RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 173 ISSUE NO : 173 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం,డిసెంబర్,31,2025 Wednesday,December,31,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## ట్రంప్‌కు ఇజ్రాయెల్ అత్యున్నత..

# పౌర పురస్కారం

### ఆ దేశ చరిత్రలోనే తొలిసారి

న్యూయార్క్: అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని ప్రకటించింది. ఆదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఇజ్రాయెల్ ప్రైజ్ ఫర్ పీస్'ను ట్రంప్‌కు ప్రదానం చేయనున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. సోమవారం ఫ్లోరిడాలోని మార్-ఎ-లాగోలో ఇరువురు నేతలమధ్య జరిగిన ద్వైపాక్షిక భేటీ అనంతరం ఈ ప్రకటన వెలువడిందని సీఎన్ఎన్‌వార్తా సంస్థ పేర్కొంది. గత80ఏళ్ల చరిత్రలో ఈపురస్కారాన్ని ఓ విదేశీయుడికి (నాన్-ఇజ్రాయెల్ సిటిజన్) ఇవ్వడం ఇదే తొలిసారి కాగా.. శాంతి విభాగంలోఅవార్డును ప్రకటించడం కూడా ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ఏడాది జులై లో ఇజ్రాయెల్ తమ నిబంధనలను సవరించి మరీ విదేశీయులకు ఈ అవార్డు ఇచ్చేలా మార్పులు చేసింది. ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకుహాజరై ట్రంప్ ఈ అవార్డును స్వీకరించే అవకాశం ఉంది. "ట్రంప్ ఎన్నో సంప్రదాయాలను తిరగరాసి అందరినీ ఆశ్చర్యపరిచారు.



## ఢిల్లీ గగనతలంపై

# సుదర్శన చక్రం

### శత్రువుల డ్రోన్లు, మిసైళ్లను నిర్వీర్యం చేయడమే లక్ష్యం

- ఢిల్లీ గగనతల భద్రతపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు
- రూ. 5,181 కోట్ల అంచనాతో సుదర్శన చక్రం
- గగనతల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ప్రత్యేక దృష్టి

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ గగనతల భద్రతను మరింత బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఢిల్లీలోని అత్యంత సున్నితమైన వీఐపీ-89 జోన్ పరిధిలో గగనతల రక్షణను కట్టుదిట్టం చేసేందుకు దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్స్ కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ గగనతల రక్షణ వ్యవస్థను 'సుదర్శన చక్ర %-% ఫర్ ఢిల్లీ' అనే ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశ రాజధాని చుట్టూ సుమారు 30 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి గగనతల ముప్పు ఎదురైనా వెంటనే గుర్తించి, అడ్డుకునే సామర్థ్యం ఈ వ్యవస్థకు ఉంటుంది. డ్రోన్లు, మిసైళ్లు, శత్రు యుద్ధవిమానాల నుంచి వచ్చే ప్రమాదాలను ముందే గుర్తించి నిర్వీర్యం చేయడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను డీఆర్‌డీవో స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసింది. దీని అంచనా వ్యయం సుమారు రూ.5,181 కోట్లుగా పేర్కొంటున్నారు.



## బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధాని ఖలీదా జియా

# కన్నుమూత

ఢిల్లీ,: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ ( బీఎన్‌పీ ) చైర్‌పర్సన్ ఖలీదా జియా (80) కన్నుమూశారు. దీర్ఘకాలిక అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం తెల్లవారుజామున 6 గంటల ప్రాంతంలో తుదిశ్వాస విడిచినట్లుగా బీఎన్‌పీ వెల్లడించింది. ఫజ్రు ప్రార్థనల తర్వాత ఆమె కన్నుమూశారని పేర్కొంది. గత 36 రోజులుగా ఖలీదా జియా గుండె, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు, న్యూమోనియా తదితర సమస్యలతో ఢాకాలోనిఎవర్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాలేయ,డయాబెటి ఖ్లస్, అర్థరైటిస్,కిడ్నీ, ఊపిరితిత్తులు, గుండెకు సంబంధిం చి దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉన్నాయి. దీంతో బంగ్లాదేశ్ తో పాటు యూకే,అమెరికా, చైనా,ఆస్ట్రేలియా వైద్య నిపు ణులు ఆమెకు ట్రీట్‌మెంట్ అందించారు. విదేశాలకు తరలి ంచి చికిత్స అందించాలని కూడా ప్రయత్నించారు.



## భారీగా ఆయుధాలు కొనుగోలు

# చేయనున్న భారత్

- రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డీఏసీ సమావేశం
- రూ.79 వేల కోట్ల ఆయుధ కొనుగోళ్లకు డీఏసీ ఆమోదం
- త్రివిధ దళాలకు ఆధునిక ఆయుధాలు, యాంటీ-డ్రోన్ వ్యవస్థలు

ఢిల్లీ,: త్రివిధ దళాలకు సంబంధించిన సుమారు రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధాలు, పరికరాల కొనుగోలు ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సోమవారం జరిగిన రక్షణ సముపార్జన మండలి (డీఏసీ) సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈఒప్పందం ప్రకారం సైన్యానికి పలు కీలక ఆయుధ వ్యవస్థలు అందుబాటులోకి రానున్నాయి. శత్రు లక్ష్యాలపై అత్యంత కచ్చితమైన దాడులు చేయగల లోయిటర్ మునిషన్ వ్యవస్థను సైన్యం పొందనుంది. అలాగే తక్కువ ఎత్తులో, చిన్న పరిమాణంలో ప్రయాణించే శత్రు డ్రోన్‌లు, యూఏవీలను గుర్తించి ట్రాక్ చేసే తేలికపాటి లో లెవల్ రాడార్లను కూడా సమకూర్చనున్నారు.



## బంగ్లా చొరబాట్లను ప్రోత్సహిస్తున్న

# మమత

### కంచె వేయకుండా మోకాలడ్డిన బెంగాల్ సిఎం ఘాటు విమర్శలు చేసిన కేంద్రహోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా, డిసెంబర్30 : భారత్ బంగ్లా సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి మమతా సర్కార్ అడ్డం పడుతోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండి పడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో భాజపా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మమతా బెనర్జీ నేతృ త్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై మండిప డ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొర బాట్లను ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వ కపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేక పోతోందని ఆరోపించారు. సరిహద్దు ల్లో చొరబాట్లు కేవలం బెంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాద ని.. మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అన్నారు. వీటివల్ల మన సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కనుమరుగవు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ

# సీఎం రేవంత్ రెడ్డి

- వైష్ణవ ఆలయాల్లో ప్రారంభమైన వైకుంఠ ద్వార దర్శనాలు

**తిరుమల,తెలంగాణ దిశ :** తిరుమలతెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న వైష్ణవ ఆలయాలు వైకుంఠ ఏకాదశి శోభతో వెలిగిపోతున్నాయి. భక్తులు వేకువజామున 2 గంటల నుంచే ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయాలకు తరలివచ్చారు.తిరు మల శ్రీవారి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి1.30 గంటల నుంచి వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభమయ్యాయి.మొదట వీఐపీలకు వైకుంఠ ద్వారం గుండా శ్రీవారి దర్శనం కల్పించగా, సాధారణ భక్తులకు ఉదయం6గంటల నుంచిదర్శనానికి అనుమతించారు.ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల తో కలిసి వేకువజామునే శ్రీవారిని దర్శించుకున్నారు.



## గులాబీకి కలిసి రాని

# కాలం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్, బీఆర్ఎస్ పేర్లు చెబితే పార్టీ క్యాడర్‌లో ఒక జోష్, ఉత్సాహం కనిపిస్తుంది. తెలంగాణ అభిమానుల్లో ఒక ఆవేశం తొణికిసలాడుతుంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడిన తర్వాత రెండుసార్లు ముఖ్యమంత్రి అయిన కేసీఆర్.. తిరుగులేని నాయకుడి గా గురితంపు తెచ్చుకున్నారు. అయితే 2023 ఎన్నికలనాటికి కేసీఆర్, అతని కుటుంబం అనుసరించిన విధానాలతో ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. దీంతో మూడోసారి గెలవాలన్న కేసీఆర్ ఆకాంక్ష నెలరవేరలేదు. దశాబ్దకాలం తిరుగులేని నేతగా ఉన్న కేసీఆర్ గ్రాఫ్ 2023 డిసెంబర్ తర్వాత నుంచి పడిపోతూ వస్తోంది. 2025లో అయితే ఇటు పార్టీ, అటు కుటుంబం, మరోవైపు అనారోగ్య సమస్యలు కేసీఆర్‌ను చుట్టుముట్టాయి. దీంతో దాదాపు ఏడాదికాలంఆయన ప్రజలోలకి రాలేదు. ప్రతిపక్ష నేతగా ఆశించిన ప్రభావం చూపలేదు. పార్టీలో కలహాలు, ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు, సొంత పార్టీపైనే కూతురు ఆరోపణలు.. కేసీఆర్‌పై మరింత ఒత్తిడి పెంచాయి2025 కేసీఆర్‌కు పరీక్షల సంవత్సరంగా మారింది. పార్టీ టికెట్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. వీరిని అనర్హులుగా ప్రకటిం చాలని కేసీఆర్ పట్టుదలగా పోరాడుతున్నారు. సుప్రీం కోర్టు వరకు కూడా వెళ్లారు. అయితే కేసుల్లో వేగం లేదని రాజకీయ వర్గాల్లో చర్చ. ఇక కేసీఆర్ కూతురు, ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్‌పై తిరు గుబాటు చేశారు. సొంత నేతలపైనే ఆరోపణలు చేశారు.



## విజయవాడ రహదారిపై

# కన్నేయండి

### సంక్రాంతి ర ద్దీ లేకుండా ప్లాన్ చేయండి అధికారులకు మంత్రి కోమటిరెడ్డి సూచన

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సంక్రాంతి నేపథ్యంలో జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏటా సంక్రాంతి ముందు ఈ రహదారిపై వాహనాల రద్దీ వల్ల ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎదురైన అనుభవాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సీఎం రేవంత్‌రెడ్డి కూ డాఈఅంశంపై దృష్టిపెట్టారని చెప్పా రు. హైదరాబాద్-విజయవాడ హై వేపై జనవరి 8 నుంచి వాహ నాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు లక్ష వాహనాలు ఆ మార్గం లో వెళ్తాయి. అన్ని విభాగాల అధికా రులు అప్రమత్తంగా ఉండాలి.



## సైబరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రమేశ్




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ) :** సైబరాబాద్ పోలీస్ కమీషనర్ గా 2005 బ్యాచ్ కు చెందిన డాక్టర్ ఎం. రమేశ్ ఐపీఐఎస్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్, పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఆర్గనైజేషన్ ఐజీ గా పని చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల ను కాపాడడం, పారదర్శకత, ప్రజా పోలిసింగ్, ప్రజలందరికీ నిష్పక్షపాతంగా సేవలు అందించదానికి అధిక ప్రాధాన్యాన్ని ఇస్తామన్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 'జీరో ఇన్సిడెంట్ డే' గా జరుపుకోవాలన్నారు. ఇప్పటి వరకు సైబరాబాద్ కమిషనర్ గా ఉన్న మహంతి నుండి బాధ్యతలు స్వీకరించారు.

# హరినామ స్మరణతో మారుమ్రోగిన

## శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ స్వామి దేవాలయం









**కీసర, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ):** వైకుంఠ ఏకాదశి సందర్భంగా హరినామ స్మరణతో శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ స్వామి దేవాలయం ప్రాంగణం మంగళవారం మారు మ్రోగింది.

ఉదయం పంచామృత నవ కలశాభిషేకం, స్వామివారికి ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా తులసి లక్ష పుష్పార్చన సప్త హారతులు నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారిని మాజీ మంత్రి సినీ నటుడు బాబు మోహన్, జిహెచ్ఎంసి కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత తదితరులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని సప్త ద్వారాల ద్వారా వేలాది మంది భక్తులు దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. వైకుంఠ ఏకాదశి మహోత్సవానికి సహకరించిన పోలీసు, ట్రాఫిక్ పోలీసు, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటరీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మల్లారపు లక్ష్మీనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


### ఉత్తర ద్వారం ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం

# పోటెత్తిన భక్తజనం...





**కుషాయిగూడ, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ):** కుషాయిగూడ ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు భక్తజనం పోటెత్తారు. పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు వేలాదిమంది భక్తులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. వేలాది మంది భక్తులు ఉదయం ఐదు గంటల నుండి బారులు తీరి వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీస్సులు అనుగ్రహంపొందారు. ఈసందర్భంగా ఆలయం ఈఓ వీరేశం మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి వైకుంఠం నుంచి భూలోకానికి దిగి వచ్చి భక్తులకు, ప్రజలకు, సకల దేవతలకు దర్శనం ఇస్తారనేది భక్తులకు అపార నమ్మకమని అన్నారు. ఈ రోజు స్వామివారిని దర్శనం చేసుకుంటే భక్తులు ప్రజలు వారు కోరుకున్న కోరికలు నెరవేరుతాయిని అన్నారు. అందుకే ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకోవడం ఎంతో పవిత్రంగా భక్తులు భావిస్తారని అన్నారు. వయసు తారతమ్యం లేకుండా వృద్ధులు, పిల్లలు, వేలాది మంది భక్తులు క్యూ లైన్ లో నిలబడి స్వామివారిని దర్శనం చేసుకుని స్వామివారి అనుగ్రహం పొందారు. గతం కంటే ఈ సంవత్సరం భక్తులు, ప్రజలు వేలాదిగా తరలి వచ్చారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఆ సౌకర్యం కలగకుండా ఆలయ సభ్యులు, వాలంటీర్లు తగిన సహాయాలు అందిస్తూ భక్తులను ఉత్తర ద్వార దర్శనం గుండా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి సహకరించాలని అన్నారు. కుషాయిగూడ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.



# సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కాప్రా,డిసెంబర్ 30, (తెలంగాణ దిశ):** సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీహరి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్ల పాత్ర ఎంతో కీలకమని, వారి అనుభవం,సేవలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. వృద్ధుల సంక్షేమం, భద్రత, ఆరోగ్యం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వృద్ధుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. వృద్ధులపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను సహించేది లేదని స్పష్టం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి అధికారులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. నూతన సంవత్సర క్యాలెండర్ ద్వారా వృద్ధుల్లో అవగాహన పెరగడంతో పాటు, ఐక్యత మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక సలహాదారులు టి. మల్కయ్య ప్రధాన కార్యదర్శి ఐ. సాంబశివరావు, నాయకులు ఎన్. రాములు, పి. శివశంకర్ రెడ్డి, బి.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ భూముల కబ్జాదారులపై

# చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరికి తెలంగాణ యంగ్ లీడర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ ఫిర్యాదు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ) :** అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ యంగ్ లీడర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఖద్దరు చొక్కాలకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పలు ప్రభుత్వ భూముల కబ్జాపై ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగానే చర్యలు తీసుకున్న అధికారులపై విచారణ జరపాలని కోరారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాదారులకు కబంధహస్తాల్లోకి వెళ్తున్న చర్యలు శూన్యమేనా? అని ఆయన ప్రశ్నించారు. చిన్న చర్లపల్లిలో ప్రభుత్వ భూముల కబ్జాల వెనుక రాజకీయ నాయకుల అండ దండాలు ఉన్నాయని పలు అనుమానాలు కలుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నప్పటికీ కనీసం నోటీసులు జారీ చేయడానికి కూడా రెవెన్యూ అధికారులు జంకుతున్నారని అన్నారు. కొంతమంది ప్రభుత్వ రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగానే చర్యలు తీసుకోవడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వ అధికారులపై తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ దర్యాప్తు సంస్థతో విచారణ చేపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.


# ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న నెమలి అనిల్ కుమార్ దంపతులు



**హెచ్ బి కాలనీ, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ) :** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ దంపతులు హెచ్‌బీ కాలనీ డివిజన్ మంగాపురం కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, సద్బుద్ధిని ప్రసాదించే పవిత్రమైన రోజు అని అన్నారు. ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి కలగాలని, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందాలని, యువత సన్మార్గంలో నడిచేలా భగవంతుడు ఆశీస్సులు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన రోజు ముక్కోటి ఏకాదశి



**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ) :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏఎస్ రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి డివిజన్ పరిధిలోని పలు ఆలయాలలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన రోజు అని అన్నారు. ఈ రోజున మహావిష్ణువు వైకుంఠ ద్వారం తెరిచి భక్తులకు మోక్షాన్ని ప్రసాదిస్తాడని భక్తులు విశ్వసిస్తారని అన్నారు. విష్ణువు ముక్కోటి (మూడు కోట్ల) దేవతలతో భూలోకానికి వచ్చిఈ దర్శనమిస్తాడని, అందుకే దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని ఆమె తెలిపారు. ఈ రోజు ఉపవాసం, జాగరణ చేయడం ద్వారా సకల పాపాలు తొలగి మోక్షం లభిస్తుందని ఆమె తెలిపారు.



# సంపాదకీయం

## పాపం చిన్నారులు

చూస్తూ చూస్తూ విషాన్ని ఎవరూ తాగరు. ఎదుటివారు తాగాలని కూడా కోరుకోరు. కానీ మన ప్రభుత్వాలు అలా చూస్తూ ఇక ఉండిపోయాయి. సిరప్ రూపంలో ఉన్న విషం తాగుతుంటే నిశ్శబ్దాన్ని నటించాయి. ఫలితంగా చాలా మంది పిల్లల ప్రాణాలు గాలిలోఏ కలిసిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వానిది సింహభాగం తప్పంటే.. తయారుచేసిన కంపెనీ, రాసిన వైద్యులు ఈ దారుణంలో పాలుపంచుకున్నారు ప్రస్తామన దేశ వ్యాప్తంగా ఇప్పుడు కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఈ సిరప్ తాగి మన దేశ వ్యాప్తంగా 15 మంది చిన్నారులు బలయ్యారు. వీరంతా కూడా ఐదు సంవత్సరాలలోపు వారే. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయి. వాస్తవానికి దగ్గు మందులు రసాయనాలు కలపడం నిషేధం. కానీ ఆ కంపెనీ ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కింది. అంతేకాదు అడ్డగోలుగా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లు విక్రయించింది. వైద్యులకు తాయిలాలు ఎర వేసి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను పిల్లలు తాగేలా చేసింది.మొదట్లో కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ తాగిన పిల్లలు బాగానే ఉన్నారు. ఆ తర్వాత అందులో ఉన్న రసాయనాలు వారి శరీరాల మీద ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. దగ్గు తగ్గడం మాట అటు వంచితే.. చివరికి వారి ప్రాణాలు పోయాయి. 2022లో మన దేశం నుంచి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గాంబియా దేశానికి ఎగుమతి అయ్యాయి. అక్కడ దాదాపు డజన్ మంది పిల్లలు చనిపోయారు. అయినప్పటికీ ఆ దారుణం నుంచి మన దేశం పాఠాలు నేర్చుకోలేదు. దీనికి తోడు ఔషధాల తయారీలో వ్యవస్థాపరమైన లోపాలు ప్రజల ప్రాణాలను ఎలా తీస్తున్నాయో ఈ ఉదంతం బయటపెట్టింది. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది.కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ విషయంలో అడుగడుగున ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కంపెనీకి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చింది. అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం విఫలమయ్యారు. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను తమిళనాడు రాష్ట్రానికి చెందిన శ్రీ సన్ అనే కంపెనీ తయారు చేసింది. ఈ కంపెనీ నిబంధనలు పాటించకపోగా.. ప్రమాదకర రసాయనాలను కలిపింది. వీటివల్ల చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ రసాయనాల వల్ల చిన్నారులు మెల్లిమెల్లిగా మరణానికి దగ్గరయ్యారు. పిల్లల ప్రాణాలు పోవడంలో అధికారులు, ప్రభుత్వం, శ్రీ సన్, వైద్యులు అందరూ భాగస్వాములేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆ కంపెనీ పై చర్యలు తీసుకొని.. చనిపోయిన పిల్లల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయికలుషితమైన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా సుమారు 20 మంది పిల్లలు మరణించిన తరువాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఔషధ ఉత్పత్తుల కోసం కఠినమైన పరీక్షా ప్రోటోకాల్‌లను అమలు చేయాలని సూచించింది. ముడి పదార్థాలు, తుది ఉత్పత్తులు రెండింటినీ క్షుణ్ణంగా బ్యాచ్ పరీక్ష చేయడం, డ్రగ్స్ నిబంధనల ప్రకారం భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, ఆమోదించబడిన విక్రేతల నుండి ప్రత్యేకంగా పదార్థాలను సోర్సింగ్ చేయడం అత్యవసరమని రెగ్యులేటర్ పేర్కొంది.చింద్వారా జిల్లాలో బాధిత పిల్లలు తీసుకున్న కోల్డ్రిఫ్ సిరప్‌లో ప్రమాదకరమైన స్థాయిలో డైథిలిన్ గ్లైకాల్ ఉందని, దాదాపు 500 రెట్లు ఎక్కువగా ఉందని దర్యాప్తులో తేలింది. మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే ఈ విషం కనీసం ఆరుగురు పిల్లలను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వడానికి అనుమతి లేనప్పటికీ, సిరప్ పెద్ద స్థాయిలో విక్రయించారు.పిల్లల మరణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను, ఒక డిప్యూటీ డైరెక్టర్‌ను సస్పెండ్ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించారనే అభియోగంతో రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్‌ను బదిలీ చేసింది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన దగ్గు సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు. అదనంగా చింద్వారా పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని అరెస్టు చేయబడ్డాడు, అతని కుటుంబ క్లినిక్‌ను సీల్ చేశారు. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అతన్ని సమర్థించింది, మూల కారణం ఔషధ కంపెనీ లోపాలు, ఔషధ పర్యవేక్షణలో వ్యవస్థాగత బలహీనతలు అని పేర్కొంది.డ్రగ్స్ రూల్స్‌లోని 74(ఇ), 78(ఇ)(తితి) నిబంధనలను ప్రస్తావిస్తూ.. తనిఖీ సమయంలో ప్రతి బ్యాచ్ ఔషధాన్ని పర్యవేక్షించడం, తయారీదారులు వివరణాత్మక పరీక్ష రికార్డులను నిర్వహించేలా చూసుకోవడం రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ల బాధ్యత అని డైరెక్టరేట్ గుర్తు చేసింది. విడుదల ముందు పరీక్ష లేకుండా ఏ బ్యాచ్ మార్కెట్‌లోకి ప్రవేశించకుండా చూసుకోవాలి అని కమ్యూనికేషన్ పేర్కొంది, మెటీరియల్ సమగ్రతను నిర్ధారించడానికి కొనసాగుతున్న తనిఖీలు, విక్రేత ధృవీకరణ అవసరమని తెలిపింది.

# “తెలంగాణ దిశ” తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



## ప్రజల గొంతుకగా తెలంగాణ దిశ ముందుకు సాగాలి....

## టిపిసిసి లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ వివిఎస్ ప్రకాష్ రెడ్డి

**నాచారం, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ):** తెలంగాణ దిశ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను టిపిసిసి లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్ వివిఎస్ ప్రకాష్ రెడ్డి మంగళవారం నాచారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ దిశ ఎడిటర్ మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో “తెలంగాణ దిశ” దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. రాష్ట్ర రాజకీయాలు, సామాజిక అంశాలపై సమతుల్యమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజల పక్షాన నిలబడి జర్నలిజానికి కొత్త దిశను చూపాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తెస్తుందన్నారు. ప్రజా సమస్యలను మరింతగా వెలుగులోకి తెచ్చే బాధ్యతను “తెలంగాణ దిశ” వంటి పత్రికలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయని ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కార్మిక వర్గం, రైతులు, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి పోరాడుతోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా సహకారం అత్యంత అవసరమని అన్నారు. ప్రజల గొంతుకగా తెలంగాణ దిశ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో నిజాయితీగల జర్నలిజం కీలకమని అన్నారు. నూతన సంవత్సరంలో తెలంగాణ దిశ మరింత ప్రజాదరణ పొందాలని, ప్రజల పక్షాన తన పోరాటాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

అనంతరం తెలంగాణ దిశ యాజమాన్యానికి, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్ ప్రకాష్ రెడ్డి, వారి తనయుడు సాయి చరణ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ రెడ్డి, నర్సింగ్ రావు, షరీఫ్ ఉద్దీన్, సుధాకర్ రెడ్డి, బండ శేఖర్ రెడ్డి, మనోహర్, సి. నరేష్, సిహెచ్. నరేష్, ఫిరోజ్, రేవంత్ , ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్ ఆనందరావు, ష్రాపుద్దీన్, గణేష్, లక్ష్మణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణాలకు అపాయంగా మారిన కోనోకార్పస్ చెట్ల తొలగింపు







**శక్తి సాయినగర్, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ) :** కోనోకార్పస్ చెట్ల వల్ల కాలనీలో పలువురికి శ్వాస సంబంధిత వ్యాధులతో అనారోగ్యానికి గురిచేస్తున్న చెట్లను తొలగించాలని కాలనీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు మంగళవారం చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. శక్తి సాయినగర్ డివిజన్ లోని శక్తి సాయినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జెస్సి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ కాలనీ వాసుల ఫిర్యాదుల మేరకు శక్తి సాయి నగర్ కాలనీ పార్క్ లో గత ప్రభుత్వం పార్కు సుందరీకరణకు వాడిన కోనోకార్పస్ చెట్లను వెంటనే సంభందిత యుబిడి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పార్కులోని కోనోకార్పస్ చెట్లను తొలగించారు.

ఈ సందర్భంగా కాం గ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ కోనోకార్పస్ అనేది ఒక ప్రమాదకరమైన, ప్రాణాంతకమైన చెట్టు,ఈ చెట్లు అన్నారు. సీఓ2 వాయువును వదిలి జీవులను శ్వాసకోశ సమస్యలకు గురిచేసి అనారోగ్యానికి గురి చేస్తాయన్నారు. అదే ఈ చెట్టుతో పర్యావరణానికి విఘాతం, దుష్పరిణామాలు కలుగుతాయని, దీంతోపాటు కేబుల్, డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లకు నష్టం చేకూరుస్తాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎక్కువ శాతం ఈ కోనోకార్పస్ చెట్లనే నాటారని నెమలి అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి. శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె. రాజేష్, రాకేష్, యాసీన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ దిశ పత్రిక ప్రజల గొంతుకగా నిలవాలి

### కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్

**మల్లాపూర్, డిసెంబర్ 30 :** తెలంగాణ దిశ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2026ను కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ మంగళవారం మల్లాపూర్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ తెలంగాణ దిశ పత్రిక ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. తెలంగాణలో అభివృద్ధి, ప్రజా సమస్యలు, సామాజిక అంశాలపై నిజాయితీతో కూడిన వార్తలను అందిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందిస్తుందని అన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్-2026 ఎంతో బాగుందని అభినందించారు. రానున్న రోజుల్లో కూడా తెలంగాణ దిశ పత్రిక ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజలకు, ప్రభుత్వం మధ్య వారధిగా పాత్రికేయులు నిర్వర్తిస్తున్న సేవలను ప్రశంసించారు. తెలంగాణ దిశ పత్రిక సమాజంలో జరుగుతున్న రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలను ప్రజలకు నిష్పక్షపాతంగా అందిస్తూ విశేషమైన గుర్తింపు సాధించిందన్నారు. ప్రాంతీయ సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రిక పాత్ర అభినందనీయమని కొనియాడారు. విద్యతో పాటు విలువల పెంపకంలో మీడియా కీలక భూమిక పోషిస్తోందని అన్నారు. విలువైన సమాచారంతో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే పత్రికల ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన సంవత్సరంలో పత్రిక పాఠకుల అభిమానాన్ని మరింతగా చూరగొనాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కార మార్గాలను చూపడంలో ‘తెలంగాణ దిశ’ పాత్ర అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తెలంగాణ దిశ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం పెంపొందాలి

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి



కుషాయిగూడ, డిసెంబర్ 30, (తెలంగాణ దిశ) : పవిత్ర వైకుంఠ ఏకాదశి సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఉత్తర ద్వారం ద్వారా కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ%ొ% వైకుంఠ ఏకాదశి పర్వదినం భక్తులందరికీ ఆధ్యాత్మిక శాంతి, సద్బుద్ధిని ప్రసాదించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, రైతులు, కార్మికులు, యువత భవిష్యత్తు కోసం భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు అన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలంతా ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకుంటూ, సన్మార్గాన్ని అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## సిరిసిల్లలో దావత్‌లకు స్పాట్‌గా మారిన.. చెక్‌డ్యాంలు..?

**సిరిసిల్ల,తెలంగాణ దిశ :** సిరిసిల్ల మానేరువాగులోని చెక్ డ్యాంలు, పరిసర ప్రాంతం దావత్ లకు కేంద్రంగా మారింది. చెక్ డ్యాం ప్రాంతంలో మద్యం సేవిస్తూ.. పార్టీలు చేసుకుంటున్నారు. బహిరంగంగా మద్యం సేవించి పార్టీలు చేసుకుంటున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. ఇటీవల కురిసిన వర్షాలతో ఎగువ మానేరు నిండి మానేరువాగు పారింది. దీంతో మానేరు వాగులో చెక్ డ్యాంలు మత్తడి దూకాయి. దీంతో సందర్శకులు సైతం వస్తుండటంతోపాటు మందుబాబులకు అడ్డగా మారాయి. పలువురు దావత్లు చేసుకుంటూ, నీటిలో దిగి జలకాలాడుతున్నారు. శనివారం తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామానికి చెందిన లాల రాజు ఈతకోసం వెళ్లి మృతి చెందిన విషయం తెలిసిందే. గతంలో కూడా పలు ప్రమాదాలు జరిగాయి. మానేరు వాగులోని నెహ్రునగర్ అంబ భవాని ఆలయ ప్రాంగణంలో చెక్ డ్యాంలో గతంలో రాజీవ్ నగర్ కు చెందిన ముగ్గురు బాలురు గల్లంతై మృత్యువాత పడిన విషయం కలకలం రేపింది. దీంతో అప్పటి పోలీసు బాస్ చెక్ డ్యాం, నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

# ప్రైవేట్ మిల్లర్ల దోపిడీ

**నిజామాబాద్,తెలంగాణ దిశ :**వడ్లను ఆరబెట్టే స్థలాలు లేక రైతులు ప్రైవేటు మిల్లర్లను ఆశ్రయిస్తూ పచ్చి వడ్లను అమ్ముతున్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వడ్లను నిల్వ చేయలేక, తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించి మిల్లర్లు క్వింటాల్‌కి రూ.1,950 మాత్రమే ఇస్తున్నారు. దీనికితోడు నాలుగున్నర కిలోల తరుగు తీస్తున్నారు. లోకల్ ఏజెంట్లకు రూ.100 కమిషన్ చెల్లించి, పేమెంట్ కోసం నెల రోజుల గడువు విధిస్తున్నారు. వెంటనే డబ్బులు కావాలంటే రూ.1,000కి రూ.200 కటింగ్ చేస్తూ దోచేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కమిషన్ ఏజెంట్లను నియమించి సుమారు లక్ష క్వింటాళ్ల వడ్లు సేకరించారుఈసారి అధిక వర్షాలు రైతులను ముంచాయి. జిల్లాలో 5.60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, అధికంగా 4.42 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించడంతో 4 లక్షల ఎకరాల్లో సన్న వడ్లు సాగు చేశారు. సాగునీరు, బోర్లకు కరెంట్ సరఫరా మెరుగుపడటంతో వ్యవసాయ భూములన్నీ సాగులోకి వచ్చాయి. గత నెలలో కురిసిన భారీ వర్షాలతో 28,131 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మిగతా చోట్ల వర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. ఎకరానికి 40 బస్తాల దిగుబడి రావాల్సి ఉండగా, 35 బస్తాలకు మించలేదు. బోధన్ డివిజన్‌లోని 10 మండలాల్లో 20 రోజుల కిందే కోతలు ప్రారంభమయ్యాయి. వరుస వర్షాలు, తుఫాన్ హెచ్చరికలు అన్నదాతలను కలవరపెడుతున్నాయి. ప్రభుత్వ ధాన్యం సేకరణపై ప్రైవేట్ మిల్లర్ల ప్రభావం పడుతోంది. జిల్లా సివిల్ సప్లయ్స్ శాఖ అధికారులు 12.5 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల దిగుబడి అంచనా వేయగా, అందులో 9 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంతో మొత్తం 661 సెంటర్లు తెరవనున్నారు. ఇప్పటికే బోధన్ డివిజన్‌లోని 108 సెంటర్లు ప్రారంభమయ్యాయి. రైతులకు 17 శాతం తేమతో 'ఏ' గ్రేడ్ వడ్లు క్వింటాల్?కు ధర రూ.2,389, కామన్ రకం క్వింటాల్?కు రూ.2,369 రేటు నిర్ణయించగా, సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తోంది. వర్షాల భయం, కల్లాల కొరతతో రైతులు ప్రైవేట్ మిల్లర్ల వైపు మొగ్గు చూపుతున్నారు.

# తప్పొప్పుకుంటే కేసు మూసివేత

## -జరిమానా చెల్లించాలి ఫెమా ఉల్లంఘనపై ఫ్లిప్‌కార్ట్‌కు ఇడి బంఫర్ ఆఫర్




న్యూఢిల్లీ : విదేశీ మారక నిర్వహణ చట్టం (ఫెమా) ఉల్లంఘలను ఒప్పుకొని, జరిమానా చెల్లిస్తే కేసును మూసివేస్తామని ఫ్లిప్‌కార్ట్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) బంఫర్ ఆఫర్ ఇచ్చింది. బహుళజాతి కంపెనీ వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్‌పై ఫెమా ఉల్లంఘనల కేసు దాదాపు నాలుగేళ్ల నుంచి కొనసాగుతోంది. ఈ కేసును పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పిస్తోన్నట్లు ఇడి పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్ తన తప్పును అంగీకరించి జరిమానా చెల్లించడం ద్వారా సుదీర్ఘ న్యాయపరమైన చిక్కులు లేకుండా కేసును మూసివేయడానికి ఇడి హామీ ఇచ్చింది. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఇండియా రెండింటి పెట్టుబడులు, ఫెమా ఉల్లంఘనలపై ఇడి చాలా కాలంగా దర్యాప్తు చేస్తోంది. రెండు కంపెనీలు ఫెమా నిబంధనలను ఉల్లంఘించాయని, వారి ప్లాట్‌ఫామ్‌లపై డిస్కౌంట్లను అందించడం ద్వారా అమ్మకాలను పెంచడానికి ప్రయత్నించాయని ప్రధాన ఆరోపణ. విదేశీ పెట్టుబడి నిబంధనల ఉల్లంఘనలపై తొలిసారి 2021లో ఫ్లిప్‌కార్ట్, దాని అనుబంధ సంస్థలు, కొంతమంది వ్యక్తులకు ఇడి షో-కాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులు 2009 నుంచి 2015 మధ్య కార్యకలాపాలకు సంబంధించినవి. కాగా.. ఆ సమయంలో అమెరికన్ దిగ్గజం వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడి పెట్టలేదు.

2018లో వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్‌లో మెజారిటీ వాటాను సొంతం చేసుకుంది. అయితే 2016 నుంచి ఫ్లిప్‌కార్ట్‌పై దర్యాప్తు కొనసాగుతోంది. ఏప్రిల్ 2025లో కంపెనీకి కొత్త నోటీసు పంపింది. కాంపౌండింగ్ అనేది ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ కింద ఒక నిబంధన. ఇది ఉల్లంఘనలకు పాల్పడిన సంస్థలు వాటి తప్పును స్వచ్ఛందంగా అంగీకరించడానికి,నిర్ణీత జరిమానా చెల్లించడానికి, తద్వారా క్రిమినల్ ప్రాసిక్యూషన్ లేదా సుదీర్ఘ న్యాయపరమైన అడ్డంకులను నివారించడానికి వీలు కల్పిస్తుంది. రెగ్యులేటరీ సంస్థలు కేసులను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడానికి ఇది ఒక మార్గం. ఇడి ఇచ్చిన ఈ ఆఫర్‌ను ఫ్లిప్‌కార్ట్ అంగీకరిస్తుందా..? లేదా..? వేచి చూడాలి.

# గొట్టిపాటికి కలిసి రాని కాలం

**విజయవాడ,తెలంగాణ దిశ :** కొందరు మంత్రుల తీరుతో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎంఫైర్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల చార్జీలు తగ్గించిన సంగతి తెలిసిందే. ట్రూ డౌన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం చార్జీలను తగ్గించింది.చార్జీలు తగ్గించడం ఉమ్మడి ఏపీలో ఇదే తొలిసారి. కానీ దీనిపై విద్యుత్ శాఖ ప్రజల్లోకి బలంగా వెళ్లకపోవడంపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున చార్జీలు తగ్గిస్తే ప్రచారం చేసుకోకపోతే ఎలా అంటూ క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చంద్రబాబు మందలించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి క్యాబినెట్ సమా వేశం జరిగిన ప్రతిసారి మంత్రుల వ్యవహార శైలి చర్చకు వస్తోంది. కొంతమంది మంత్రులకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరుగుతోంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు మాత్రమే అవుతోంది. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనేది రెండేళ్లకు ఒకసారి జరుపుతారు. గత వైసిపి ప్రభుత్వం అయితే అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత విస్తరణ చేపట్టింది. కానీ చంద్రబాబు సర్కార్లో అధికారంలోకి వచ్చిన మూడు నెలల తరువాత నుంచి వింత ప్రచారం జరిగింది. మంత్రుల మార్పు ఉంటుందన్నది దాని సారాంశం. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.అయితే తాజాగా విద్యుత్ చార్జీలకు సంబంధించి ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమయ్యా మన అసంతృప్తి చంద్రబాబులో కనిపిస్తోంది.


దీనిపై సంబంధిత మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి ఇటువంటి ప్రచారం జరగడం సర్వసాధారణంగా మారింది. ఇందులో ఎంత మాత్రం నిజం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, కోస్తా, రాయలసీమ జిల్లాల నుంచి నలుగురు మంత్రులపై వేటు అని ఎప్పటినుంచో ప్రచారం సాగిస్తున్నా రు. కానీ ప్రభుత్వం మాత్రం అటువంటి చర్యలకు దిగలేదు. ఇప్పుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై వేటు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే రాజకీయంగా ఆయన బలమైన నేత. ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకునే అవకాశమే లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# బనకచర్ల డీపీఆర్ కోసం టెండర్లు

**మహబూబ్ నగర,తెలంగాణ దిశ :** పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో ఏపీ, కేంద్రం ఒక్కటయ్యాయి. ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు కర్నాటక, తాజాగా మహారాష్ట్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని ఏపీ సీఎం చంద్రబాబు.. తన మిత్ర పక్షమైన బీజేపీ అండతో బనకచర్లపై వేగం పెంచారు. ఈ క్రమంలో డిటెయిల్డ్ ప్రాజెక్ట్? రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లను పిలిచింది. అదే రోజు నుంచి సంస్థలకు టెండర్ డాక్యుమెంట్ అందుబాటులో ఉంచింది. ఈ నెల 22న ఉదయం 11 గంటల వరకు టెండర్ డాక్యుమెంట్లను సమర్పించేలా గడువు విధించింది. టెండర్ డిపాజిట్ రూ.7.75 లక్షలుగా పేర్కొన్న ఏపీ.. పని విలువను రూ.9.2 కోట్లుగా వెల్లడించింది. ఈ విషయమై 20 రోజుల క్రితమే తెలంగాణ సర్కార్‌కు కేంద్ర జలశక్తి శాఖ లేఖ రాసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రాజెక్టుకు టెక్నో ఎకనామికల్ అప్రైజల్స్ ఇవ్వబోతున్నామని ఆ లేఖలో పేర్కొన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కొద్ది నెలల క్రితం కేంద్రానికి ఏపీ సమర్పించింది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దంటూ కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయగా, ఈ మేరకు కేంద్రం రిప్లై ఇచ్చినట్టు తెలిసింది. ఏపీ చేపట్టిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాజెక్టును వరద జలాల ఆధారంగా కడుతున్నట్టు ఏపీ చెబుతున్నదని.. అయితే, ఆ వరద జలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోగా మిగిలిన జలాలనే మళ్లిస్తారా లేదా అన్నది క్లారిటీ లేదని పేర్కొంది. ఎగువ రాష్ట్రాలు ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులకు దీని వల్ల నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. గోదావరి జలాలను కృష్ణా బేసిన్ మీదుగా పెన్నా బేసిన్‌కు తరలిస్తున్నారు కాబట్టి.. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం ఆ తరలించే జలాల్లో తమకూ వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ పీఎఫ్ఆర్‌పై తాజాగా సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ)కు మహారాష్ట్ర తన అభ్యంతరాలను తెలియజేసింది. పీఎఫ్ఆర్‌లో పేర్కొన్న అంశాలపై ఎగువ రాష్ట్రాలు క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం ఇవ్వాలని కోరింది. 1978 బచావత్ ట్రిబ్యునల్ అవార్డు కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న 80 టీఎంసీల జలాల్లో కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాలైన నాటి ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలు, కర్నాటకకు 21, మహారాష్ట్రకు 14 టీంఎంసీల చొప్పున వాటాను కేటాయించిందని గుర్తు చేసింది.ప్రస్తుతం ఏపీ పోలవరం ద్వారా ఇప్పటికే 80 టీఎంసీలను మళ్లిస్తున్నదని, పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు మరో 243 టీఎంసీలను మొత్తంగా 323 టీఎంసీలను కృష్ణాకు మళ్లించనుందని పేర్కొంది. కాబట్టి బచావత్ ట్రిబ్యునల్ అవార్డు గతంలో నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం ఆ మళ్లించే జలాల్లోనూ తమకు వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కేంద్రం పీబీ లింక్ ప్రాజెక్టుకు అనుమతిస్తే అవార్డు ప్రకారం తమ వాటా వినియోగించుకుంటామని ఆ లేఖలో స్పష్టం చేసింది. ఇందులో పొరుగు రాష్ట్రాలతో సంప్రదించాల్సిన పనికూడా లేదని స్పష్టం చేసింది. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించినట్టయితే.. వాటి డీపీఆర్‌ల తయారీకి మార్గదర్శకాలు ఉంటే పంపించాలని, తాము కూడా వరద ఆధారిత ప్రాజెక్టుల డీపీఆర్‌లను పంపుతామని మహారాష్ట్ర తెలిపింది. తమ రాష్ట్రంలోనూ విదర్భ తదితర కరువు పీడిత ప్రాంతాలున్నాయని ఆ లేఖలో గుర్తుచేసింది.బనకచర్ల విషయంలో ఏపీ దూకుడుపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. బనకచర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు.. రెండు రాష్ట్రాల సీఎంలతో కేంద్రం ఏర్పాటు చేసిన మీటింగులోనూ పాల్గొన్నారు. ఆనాడు లోపల బనకచర్ల గురించి చర్చ జరగలేదని చెప్పినా.. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు బయట మీడియాతో బనకచర్లను కట్టితీరుతామని చెప్పారు. ఇప్పుడు ఆ వ్యవహారం డీపీఆర్ తయారీకి టెండర్ల వరకు వచ్చింది.

## సైబర్ నేరగాళ్లే కాదు..

# దోస్తులతోను జాగ్రత్త




హైదరాబాద్: సైబర్ నేరగాళ్లే కాదు.. తనతో స్నేహం చేస్తున్న దోస్తులతోను అమ్మాయిలు ఇకపై జాగ్రత్తగా ఉండాల్సిందే. ఎందుకంటే ఢిల్లీలో జరిగిన ఓ సంఘటన అందరిని షాక్‌కు గురి చేసింది. వివరాల్లోకి వెళితే.. సోషల్ మీడియాలో పరిచయం అయిన ఓ యువతి, మరో యువతితో స్నేహం చేసింది. తన పర్సనల్ విషయాలను బాధిత యువతితో పంచుకుంది. అనంతరం కొద్ది రోజులకు వారి మధ్య స్నేహం పెరిగిపోయింది. దీంతో సోషల్ మీడియా ద్వారా పరిచయం అయిన యువతి.. మరో యువతి ప్రైవేట్ వీడియోలు, ఫోటోలను పంచుకోవడానికి ఒప్పించింది. అనంతరం ఇరువురు వారి వారి ప్రైవేట్ కంటెంట్‌ను పంచుకున్నారు. దీంతో ఆన్ లైన్ లో పరిచయం అయిన యువతి అసలు రంగు బయటపడింది. తాను అడిగినంత డబ్బులు ఇవ్వక పోతే.. తనతో పంచుకున్న ప్రైవేట్ కంటెంట్‌ను యువతి బంధువులకు షేర్ చేస్తానని బెదిరించింది. దీంతో ఆ యువతి వెంటనే పోలీసులను ఆశ్రయించడంతో.. అసలు విషయం బయట పడింది. మనోజ్ వర్మ అనే యువకుడు సోషల్ మీడియాలో ఫేక్ మహిళా ప్రొఫైల్ ను క్రియేట్ చేసుకొని ఇదంతా చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు నేరంలో ఉపయోగించిన వాట్సాప్ చాట్‌లు, అశ్లీల వీడియోలు, నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలను కలిగి ఉన్న ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన యువతులకు స్పష్టమైన హెచ్చరికగా నిలిచింది. ఆన్‌లైన్‌లో ఎవరి పట్లనైనా పూర్తి నమ్మకం ఉంచకూడదు, ప్రత్యేకంగా వ్యక్తిగత సమాచారం, ప్రైవేట్ కంటెంట్ పంచుకునే ముందు అనేక సార్లు ఆలోచించాలి. స్నేహం పేరుతో మోసగాళ్లు దగ్గరయ్యే అవకాశాన్ని గుర్తించి జాగ్రత్తగా ఉండటం తప్పనిసరి అని ఢిల్లీలో జరిగిన ఈ మోసం దేశవ్యాప్తంగా ఉన్న యువతి యువకులకు హెచ్చరికలు జారీ చేస్తుంది.

## రంగంపేటలో కోతుల బెడద..

# వీధుల్లో తిరగలేకపోతున్న ప్రజలు..

### పట్టించుకోని అధికారులు



కొల్చారం: కొల్చారం మండలంలోని ప్రముఖ వ్యాపార వాణిజ్య కేంద్రమైన రంగంపేటలో కోతుల బెడదతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం లేవగానే వందల సంఖ్యలో కోతులు గ్రామంలోని వీధులలో తిరుగుతున్నాయి. తరచూ రోడ్డు మార్గంలో వెళుతున్న చిన్నపిల్లలు మహిళలు పై కోతులు దాడులు చేస్తున్నాయి. దీంతో గత కొన్ని రోజులుగా చాలామంది గ్రామస్తులు ఆస్పత్రుల పాలయ్యారు. కోతుల సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పంచాయతీ అధికారులు కానీ అటవీశాఖ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. గ్రామంలో కోతులు ఇండ్లలోకి జొరబడి ఆహార పదార్థాలను తీసుకెళ్తుండడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా గ్రామంలోని కోతుల సమస్యను పరిష్కరించేలా గ్రామ పంచాయతీ, అటవీ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఈ ఏడాది 1040 మంది మావోయిస్టుల లొంగుబాటు

## - 2025లో ఇదే అత్యధికం
## - ఛత్తీస్‌గఢ్ పోలీస్ డేటా



రాయ్ పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులు పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. అదేస్థాయిలో లొంగిపోతున్నారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వెయ్యి మందికి పైగా మావోయిస్టులు సరెండరయ్యారు. ఆ రాష్ట్ర పోలీసు సమాచారాం ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నది.

ఈ డేటా ప్రకారం.. 2025లో ఇప్పటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో 1040 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి లొంగిపోయారు. ఒక్క ఏడాదిలో లొంగిపోయిన మావోయిస్టుల సంఖ్య ఇదే అత్యధికం కావటం గమనార్హం. గతేడాది ఈ సంఖ్య 881గా ఉన్నది. గత రెండేండ్లలో లొంగిపోయిన మావోయిస్టుల సంఖ్య అనూహ్య పెరుగుదలను చూసింది. 2020లో 344 మంది మావోయిస్టులు లొంగిపోయారు. 2021లో ఈ సంఖ్య 544గా, 2022లో 417గా, 2023లో 414గా ఉన్నది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇప్పటికే దేశంలో మావోయిస్టులను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో ఉన్నది. వచ్చే ఏడాది మార్చి 31ని ఇందుకు డెడ్‌లైన్‌గా విధించుకున్నది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా పదేపదే ఇదే విషయాన్ని చెప్తున్నారు. ఈ గడువు దగ్గర పడటానికి దాదాపు ఆరు నెలల సమయం మాత్రమే మిగిలి ఉన్నది. కాబట్టి 2025 ముగింపు నాటికి మావోయిస్టుల లొంగుబాటు రికార్డు స్థాయిలో ఉండొచ్చని పోలీసు వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ వారంలో మధ్యస్థ స్థాయి నుంచి సీనియర్ స్థాయి క్యాడర్ వరకు మరరో రౌండ్ లొంగుబాటు జరుగుతుందని తాము ఆశిస్తున్నట్టు కేంద్ర సాయుధ పోలీసు దళాల అధికారులు చెప్తున్నారు. నవంబర్ 1న జరిగే రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు హాజరు కావడానికి ప్రధాని మోడీ ఛత్తీస్‌గఢ్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ లొంగుబాటు జరగనున్నదని తెలుస్తున్నది. ఈనెల 8న తమపై మొత్తం రూ.48 లక్షల రివార్డును కలిగి ఉన్న 16 మంది మావోయిస్టులు నారాయణ్‌పూర్ జిల్లా పోలీసుల ముందు లొంగిపోయారు. ఇక కేంద్ర గడువుకు ముందే ఛత్తీస్‌గఢ్.. వార్షిక డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్(డీజీపీ), ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ)ల సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనున్నది. గతేడాది ఈ సమావేశం ఒడిశాలో జరిగింది. ఈ ఏడాది వార్షిక సమావేశం నవంబర్ 28-30 మధ్య నయా రాయ్ పూర్‌లో జరిగే అవకాశం ఉన్నది. కేంద్ర హోం మంత్రి ఈ 60వ సదస్సును ప్రారంభించే అవకాశం ఉన్నప్పటికీ.. రెండో రోజు కార్యక్రమంలో ప్రధాని మోడీ కూడా పాల్గొని పోలీసు ఉన్నతాధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఛత్తీస్‌గఢ్‌లోని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

# గేమ్ ఛేంజర్ గా విజయవాడ రహదారి



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య కేంద్రం విజయవాడ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గబోతోంది. 6-7 గంటల సమయాన్ని కేవలం 2 గంటల్లోనే చేరుకునేలా ఒక బృహత్తర ప్రాజెక్టు శరవేగంగా ముందుకు కదులుతోంది. రెండు నగరాల మధ్య కొత్త 6-లేన్ల హైవే నిర్మించడం ద్వారా రెండు నగరాల మధ్య దూరం కేవలం 2 రెండు గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. సాధారణంగా ఈ రెండు నగరాల మధ్య ప్రయాణానికి దాదాపు 5 నుండి 6 గంటల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో 235 కిలోమీటర్ల పొడవైన ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే, ఇది ఈ ప్రాంత కనెక్టివిటీకి ఒక గేమ్ ఛేంజర్ గా మారనుంది.ప్రస్తుతం విజయవాడ ? హైదరాబాద్ మధ్య ఔఊ 65 ఉంది. ఇది నాలుగు లేన్ల రహదారి. దీన్ని 6 లేన్లకు విస్తరించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు దీనికి మోక్షం కలుగుతోంది. ఈ జాతీయ రహదారిని 6 లేన్లకు విస్తరించడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో దీన్ని ప్రమాదరహితంగా తీర్చిదిద్దనున్నారు. 2 గంటల్లో ప్రయాణం సాధ్యమయ్యేలా యాక్సెస్ కంట్రోల్ ఎక్స్‌ప్రెస్ హైవేని నిర్మిస్తారు. అంటే ఇరువైపులా కంచె వేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తారు. తద్వారా గరిష్ట వేగం సాధ్యమవుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ నుంచి చౌటుప్పల్, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, మునగాల, చిల్లకల్లు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ వరకూ ఈ రహదారి ఉంటుంది.సాధారణంగా రోడ్డు ప్రాజెక్టుల్లో ఎదురయ్యే జాప్యాలకు భిన్నంగా, ఈ మెగా ప్రాజెక్టు పనులు శరవేగంగా కదులుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను వచ్చే ఏడాది మార్చి నాటికి ఖరారు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పనులు వేగంగా పూర్తి చేసి, రోడ్డును త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 6-లేన్ల హైవేను అత్యాధునిక ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నారు. వాహనాలు సురక్షితంగా, సమర్థవంతంగా, గరిష్ట వేగంతో ప్రయాణించడానికి వీలుగా రోడ్డు నిర్మాణం జరగనుంది. తద్వారా వేగాన్ని పెంచినా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూసుకోవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి.ఈ ప్రాజెక్టు పూర్తయితే, కేవలం ప్రయాణ సౌలభ్యాన్ని మాత్రమే కాక, ఈ రెండు ప్రాంతాలు కూడా అభివృద్ధిలో గణనీయంగా మెరుగుపడతాయని అంచనా వేస్తున్నారు. దూరం, సమయం తగ్గడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం బాగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. అంతేకాక ఈ రెండు నగరాలతో పాటు మార్గం వెంబడి పెట్టుబడులు కూడా పెద్దఎత్తున తరలి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద, ఆర్థిక వృద్ధి, ప్రజల ప్రయాణానికి మరింత సౌలభ్యం చేకూర్చనుంది. కీలకమైన మౌలిక సదుపాయాల మార్పుకు నాంది పలకనుంది.

## భూముల ధరలకు..
# రెక్కలు



**హైదరాబాద్,,తెలంగాణ దిశ :** దేశంలో కొన్ని నెలలుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది. బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది. ఇక భూముల ధరలు కూడా ఇలాగే మారుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి. గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది. దీంతో బంగారం లాగానే భూములు పేదలకు దూరమవుతున్నాయి. ప్రస్తుతం మధ్య తరగతికి అందుబాటులోనే ఉన్నాయి. కానీ తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.తెలంగాణ రాష్ట్రం ఆస్తుల మార్కెట్ రేట్లను సమకాలీన విలువలకు సరిపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) సరిహద్దుల్లోపల, భూమి విలువలు సగటున 30% నుంచి 50% వరకు ఎగబాకనున్నాయి. ఫ్లాట్లు, అపార్ట్‌మెంట్ల విషయంలో ఈ పెరుగుదల 50% దాటవచ్చు, కొన్ని ప్రదేశాల్లో 100% నుంచి 400% వరకు కూడా చేరుకోవచ్చు. ఈ మార్పులు ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా స్టాంప్, రిజిస్ట్రేషన్ విభాగం అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరి, ఆమోదం కోసం వేచి ఉన్నాయి.రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడమే ఈ సవరణకు ముఖ్య కారణం. గత ఏడాది రిజిస్ట్రేషన్ ఆదాయం లక్ష్యాన్ని చేరుకోలేదు, కాబట్టి ఈ మార్పులతో రూ.10 వేల కోట్లకు పైగా అదనపు నిధులు సమకూరవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో, భూమి సముపార్జన ధరలు, బ్యాంకు అంచనాలు, బహిరంగ వేలాల ఆధారంగా విలువలను నిర్ణయించాలని సూచిం చారు. ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పారదర్శకతను పెంచుతుంది, దీని వల్ల దేశీయ, విదేశీ పెట్టుబడులు పెరగవచ్చుభూముల ధరల పెంపు సామాన్యులకు భారమవుతాయి, ముఖ్యంగా గాచిబౌలి, కొండాపూర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లో భూమి కొనుగోలు ఖరీదైనదవుతుంది. అయితే, ఇది మార్కెట్‌ను స్థిరపరుస్తుంది, తప్పుడు లావాదేవీలను అరికడుతుంది. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పూర్తికి సంబంధించి భూమి విలువలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది పట్టణాభివృద్ధికి దోహదపడుతుంది. పెట్టుబడిదారులు ముందుగానే చర్యలు తీసుకుంటే లాభాలు పొందవచ్చు. కానీ చిన్న రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు.గతంలో ఎన్నికలు, ఆర్థిక మందగమనం వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియ, ఇప్పుడు ఆర్థిక పునరుద్ధరణకు ఉపయోగపడుతుంది. అయితే, అధిక పెరుగుదల వల్ల రియల్ ఎస్టేట్ మందగించకుండా చూడాలి, దీని కోసం ప్రభుత్వం లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌లలో డిస్కౌంట్లు ఇవ్వవచ్చు.

# కూటమిలో మద్యం ప్రకంపనలు!

**తిరుపతి,తెలంగాణ దిశ :** ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానే ముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.

రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు: నకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. ఒఔఖీ బార్ ను నిర్వహిస్తున్నారు. లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న ఒఔఖీ బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు.మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి.. నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటి అనుమానం తలెత్తేది కాదు. కేసులో o5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు.2022లో ఇ 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం ఒఔఖీ బార్‌లో అమ్మడం జరిగింది. 2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు.గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో o3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ. గోవాలో దొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ.డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్థాలు పంపగా 2023 నుండి ఇబ్రహీంపట్నం ఒఔఖీ బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో o4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు.

# సింగరేణికి ఇంటర్నేషనల్ బ్రాండ్





**హైదరాబాద్,తెలంగాణ దిశ :** అరుదైన లోహాల అన్వేషణ కోసం సింగరేణి సంస్థ హైదరాబాద్‌లో ఒక అంతర్జాతీయ కార్యాలయం ఏర్పాటు చేయనుంది. దీని కోసం ఫ్యూచర్ సిటీలో పది ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ప్రకటించారు. విదేశీ నైపుణ్యం కలిగిన సంస్థలతో ఒప్పందాలు చేసుకునేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుంది. బొగ్గు ఉత్పత్తితో పాటు ఖనిజాల వెలికితీత రంగంలోకి అడుగు పెడుతున్న సింగరేణి.. త్వరలోనే భవన నిర్మాణ పనులను మొదలుపెట్టనుంది. తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అంతర్జాతీయ స్థాయిలో తన కార్యకలాపాలను విస్తరించడానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా అరుదైన లోహాల అన్వేషణ , వెలికితీతకు అనుమతులు పొందిన నేపథ్యంలో.. విదేశీ సంస్థలతో సహకారం కోసం హైదరాబాద్‌లో ఒక అంతర్జాతీయ కార్యాలయాన్ని స్థాపించాలని ప్రణాళికలు రచిస్తోందిఫ్యూచర్ సిటీలో సింగరేణి కార్యాలయం ఏర్పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌లో పది ఎకరాల స్థలాన్ని సింగరేణికి కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. సీఎం ప్రకటన సింగరేణి అంతర్జాతీయ లక్ష్యాలకు మద్దతుగా నిలిచింది.హైదరాబాద్‌కు సమీపంలో, ఏడు మండలాల పరిధిలో ఉన్న 56 గ్రామాలను కలుపుతూ 30 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీని ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. అంతర్జాతీయ సంస్థలను పరిశ్రమలు నెలకొల్పేందుకు ఆహ్వానిస్తున్న ఈ ప్రాంతంలో సింగరేణికి పది ఎకరాలు కేటాయించడానికి నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన హక్కు పత్రాలను అప్పగించేందుకు చర్యలు చేపట్టనున్నారు.స్థలం అందుబాటులోకి వచ్చిన వెంటనే.. సింగరేణి తన అంతర్జాతీయ స్థాయి కార్యాలయ నిర్మాణానికి సన్నద్ధమవుతోంది. ఈ భవనానికి సంబంధించిన నమూనాల కోసం ఇప్పటికే నిపుణులతో సంప్రదింపులు జరుపుతోంది. సింగరేణి సీఎండీ ఎన్. బలరాం మాట్లాడుతూ.. 'భవిష్యత్ అవసరాలకనుగుణంగా' ఈ ఆఫీస్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తికి పర్యాయపదంగా ఉన్న సింగరేణి, ఇప్పుడు అరుదైన లోహాలు వంటి కీలకమైన ఖనిజాల అన్వేషణ దిశగా అడుగులు వేస్తోంది.లిథియం, టైటానియం వంటి అరుదైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. ఈ లోహాలను గుర్తించడం, వెలికితీయడం కోసం వివిధ దేశాలలోని నైపుణ్యం కలిగిన సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని సంకల్పించింది. హైదరాబాద్‌లో అంతర్జాతీయ కార్యాలయం ఏర్పాటు చేయడం ఈ భాగస్వామ్యాలకు ఒక కేంద్రంగా పనిచేయనుంది.ఈ విస్తరణ సింగరేణికి మాత్రమే కాకుండా... తెలంగాణ రాష్ట్రానికి కూడా అపారమైన ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాలను చేకూర్చనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఖనిజాల వెలికితీత రంగంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ కొత్త కార్యాలయం ద్వారా విదేశీ పెట్టుబడులు, నూతన సాంకేతికత రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయి. ఈ ముందడుగుతో సింగరేణి ఒక రాష్ట్ర సంస్థ స్థాయి నుంచి అంతర్జాతీయంగా విస్తరించే సంస్థగా మారుతోంది.

# జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు: కమిషనర్లు




**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలనుఉద్యోగులకుఅందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా: కె.గోవర్ధన్ లు అన్నారు. మంగళవారం రామగిరి మండలం సెంటిన రీ కాలనీ ఆర్ జి 3 జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికా రులు, ఉద్యోగులతో "ప్రయాస్" పై అవగాణ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది.ముందుగా కమిషనర్ ఎన్ సి డబ్యు ఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 355 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సి-కేర్స్ ( సి-సిఏఆర్ ఈఎస్) పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.సిఎంపిఎఫ్ క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలనీ చెప్పారు.రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం తో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, డివై పియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం, సివిల్ అధికారి మనోజ్, సిఎంపిఎఫ్ సిబ్బంది కామేశ్వర రావు, అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం



### సంపన్నులను కలవర పెడుతున్న ధరలు
### లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## 15 నెలల్లో ఏడు ప్లాంట్లు..
# కంపెనీలను ఆకర్షిస్తున్న జిల్లా..

**కర్నూలు,తెలంగాణ దిశ :** ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం.ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నాయి. ఏపీలో 12 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కర్నూలు జిల్లాలో రూ.1700 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనుంది.మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. ఈ 15 నెలల కాలంలో ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు కర్నూలులోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభం కావటం విశేషం. ఇటు హైదరాబాద్, అటు బెంగళూరుకు సమాన దూరంలో ఉండటం కర్నూలు జిల్లాకు కలిసి వస్తోంది. కర్నూలు నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో రావాలంటే మూడు గంటలు సమయం పడుతుంది. అలాగే కర్నూలు నుంచి బెంగళూరుకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు గంటలు పడుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లావైపు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రోడ్డు మార్గం ద్వారా ఉత్పత్తుల రవాణా సులభంగా, వేగంగా జరపవచ్చనే ఆలోచనతో కర్నూలు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.కర్నూలు జిల్లాలోని ఓర్వకల్‌లో సాఫ్ట్ డ్రింక్స్, పండ్ల రసాల ప్లాంట్ ఏర్పాటు చేయాలనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనను ఏపీ కేబినెట్ ఇటీవల ఆమోదించింది. ఈ ప్లాంట్‌ను దాదాపు రూ.1,700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 1,200 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. పశువుల దాణా, గోతాముల తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కంపెనీ దాదాపు రూ. 450 కోట్లతో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది.కుప్పం నియోజకవర్గంలో రూ.250 కోట్లతో మహిళా స్వయం సహాయక బృందం పాడి, పశువుల దాణా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. అలాగే కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రూ.430 కోట్లతో మదర్ డెయిరీ పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది.

అలాగే ఏస్ ఇంటర్నేషనల్ రూ.750 కోట్లతో కుప్పం నియోజకవర్గంలో భారీ డెయిరీని ఏర్పాటు చేస్తోంది.మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రముఖ సంస్థ ఒకటి రూ.250 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. ఏబీఎస్ ప్రోటీన్స్ అనే సంస్థ రూ.400 కోట్లతో ఏపీలో చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లోక వేయి కోట్లు పెట్టుబడులు రాబట్టినట్లు మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

# గోల్డ్ లోన్ మార్కెట్ దూకుడు..



## మార్చి నాటికి 15 లక్షల కోట్లకు
## వచ్చే ఏడాది మార్చికల్లా
## రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చంటున్న ఇక్రా

న్యూఢిల్లీ: దేశంలో సంఘటిత గోల్డ్ లోన్ మార్కెట్ వచ్చే ఏడాది మార్చికల్లా రూ.15 లక్షల కోట్లకు చేరవచ్చని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేస్తున్నది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లకు పోటీగా ఇప్పుడు బ్యాంకులు గోల్డ్ లోన్లను మంజూరు చేస్తున్నాయని ఇక్రా చెప్తున్నది. ఈ క్రమంలోనే 2026 మార్చి ఆఖరునాటికి భారతీయ ఆర్గనైజ్డ్ గోల్డ్ లోన్ మార్కెట్ వాల్యూ రూ.15 లక్షల కోట్లను తాకగలదని పేర్కొన్నది. నిజానికి గత ఏడాది సెప్టెంబర్‌లో ఈ మార్కును అందుకోవాలంటే 2027 మార్చిదాకా సమయం పడుతుందని ఇక్రా అంచనా వేసింది.

అయితే ఏడాదిలోనే ఆ అంచనాను ఏడాది తగ్గించడం గమనార్హం. ఇక 2027 మార్చికల్లా మార్కెట్ విలువ రూ.18 లక్షల కోట్లకు వెళ్లవచ్చని ఇప్పుడు అంటున్నది. ఈ ఏడాది మార్చి చివరినాటికి గోల్డ్ లోన్లకు సంబంధించి అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం) రూ.11.8 లక్షల కోట్లుగా ఉన్నది.

కిలో వెండి రూ.1,71,500: వెండి ధర ఒక్కరోజే కిలో రూ.8,500 ఎగబాకింది. ఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా రూ.1,71,500గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్, దేశీయంగా సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమల నుంచి ఆదరణ పెరగడం.. రేట్లను ఎగదోస్తున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఈ క్రమంలోనే గత 3 రోజుల్లోనే కిలో ధర రూ.17,500 పెరిగినట్టు గుర్తుచేస్తున్నది. మరోవైపు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాములు రూ.600 దిగి రూ.1,26,000 పలికింది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం రూ.440 తగ్గి రూ.1,23,710గా ఉన్నది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) రూ.400 దిగి రూ.1,13,400గా నమోదైంది. గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 16.61 డాలర్లు ఎగసి 3,992.80 డాలర్లుగా ఉన్నది. ఔన్స్ సిల్వర్ 50.01 డాలర్లు పలికింది.

ధరల్ని ఎగదోస్తున్న పాలిటిక్స్: ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు.. రోజురోజుకూ బంగారం ధరల్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఇన్నాళ్లూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపే అనుకుంటే.. జపాన్, బ్రిటన్ రాజకీయ నాయకులు సనే తకైచి, నిగెల్ ఫారెగ్ తదితరులూ గోల్డ్ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నారు. దేశ అప్పులు, వడ్డీరేట్లు, జీడీపీ అంశాల్లో వారి ఆలోచనలు.. ఆ దేశాల సెంట్రల్ బ్యాంకులనూ ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఏ దేశ ఆర్థిక వ్యవస్థల్లోనైనా ఆ దేశ సెంట్రల్ బ్యాంక్‌ల పాత్ర కీలకం అన్న విషయం తెలిసిందే. దేశ రాజకీయ, ఆర్థిక అంశాలు సెంట్రల్ బ్యాంక్‌ల నిర్ణయాలను తప్పక ప్రభావితం చేస్తాయి. వడ్డీరేట్లు సహా ఇతర ద్రవ్యపరమైన నిర్ణయాల్లో ఈ ప్రభావాన్ని ప్రస్ఫుటంగా చూడవచ్చు. ఈ క్రమంలో రాబోయే రాజకీయ మార్పులు.. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యవిధానాలను, బాండ్-స్టాక్ మార్కెట్లు, కరెన్సీ విలువల్ని అస్థిరపర్చే వీలుందన్న అంచనాలతో పసిడి ధరలు దూసుకుపోతున్నాయి. జపాన్‌లో సనే తకైచీ.. ఆ దేశ రాజకీయాల్లో కీలకం కాబోతున్నారన్న వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం తొలిసారి 4 వేల డాలర్లు పలకడం గమనార్హం. పరిస్థితులు ఇలాగే ఉంటే ధరలు ఇంకా పెరుగుతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# సీతాఫలం మధుర ఫలం

గోదావరిఖని : సీతాఫలం మధుర ఫలం అని అంటుంటారు సీతాఫలం ను ఇష్టపడని వారంటూ ఎవరూ లేరు చిన్నపిల్లల నుండి పెద్దలు సైతం సీతాఫలమును ఇష్టంగా తింటూ ఉంటారు. సీతాఫలాలు ఈ సీజన్ లో పుష్కలంగా మార్కెట్లో లభిస్తాయి. సీతాఫలంలో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పెద్దలు చెబుతూ ఉంటారు. సీతాఫలం తీపి రుచితో పాటు ఎన్నో పోషకాలతో కూడిన పోషకాలు ఉన్నాయని, సీతాఫలంలో ఫైబర్, విటమిన్ సి కాలుష్యం అధికంగా ఉంటుందని, సీతాఫలం జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుందని మలబద్ధకం సమస్యలు ఉన్నవారు సీతాఫలమును తీసుకుంటే మలబద్ధక సమస్యను తొలిగిపోతుందని చెపుతున్నారు. అంతేకాకుండా రోగ నిరోధక శక్తిని పెంచుతుందని, శరీరాన్ని క్రాంతివంతం చేయడానికి ఉపయోగపడుతుందని, అలాగే ములబద్ధకాని నివారించడానికి సీతాఫలం బాగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. సీతాఫలమును షుగర్ పేషెంట్లు మాత్రమే తగు మోతాదులో తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సీతాఫలాలు మార్కెట్లో అధిక రేట్ల అమ్ముతున్నారని వినియోగదారులు అనుకుంటున్నారు. అయినప్పటికీ సీతాఫలాలను మార్కెట్లో అధిక ధరలు పలుకుతున్న వినియోగ దారులు సీతాఫలాలను కొనుగోలు చేస్తున్నారు.

# సరిహద్దుల్లో సరదాగా..

చలికాలం రాబోతున్నది. ప్రకృతికాంత పొగమంచుతో మేకప్ వేసుకొని.. సరికొత్తగా ముస్తాబు కానున్నది. ఇలాంటి వాతావరణంలో హిల్ స్టేషన్ల పర్యటన.. అత్యద్భుతంగా సాగుతుంది.

అయితే, సాధారణ హిల్ స్టేషన్ల కన్నా.. సరిహద్దుల్లో పర్యటిస్తే యాత్ర ఆసక్తికరంగా మారుతుంది. ప్రకృతిని ఆస్వాదించడంతోపాటు సరిహద్దు పట్టణాలు సంస్కృతి, వాణిజ్యం, అక్కడి చరిత్రను కూడా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇతర దేశాలతో సరిహద్దును పంచుకునే మనోహరమైన భారతీయ పట్టణాలను వీక్షించి రండి.

డాకీ, మేఘాలయ: కాలుష్యానికి దూరంగా వెళ్లాలని అనుకుంటే.. మేఘాలయలోని 'డాకీ'కి ప్రయాణం కట్టేయండి. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి ఉన్న ఈ పట్టణం చూడ ముచ్చటగా ఉంటుంది. స్వచ్ఛమైన జలాలకు కేరాఫ్ అయిన 'ఉమ్‌గోట్ నది'లో విహారం మనసును ఆహ్లాదపరుస్తుంది. పడవ సవారీలు, సస్పెన్షన్ వంతెనలు సహా.. సుందరమైన ఉమ్‌గోట్ నదీ పరిసరాలను సందర్శించొచ్చు. బంగ్లాదేశ్‌తో బలమైన సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలను గమనిస్తూనే.. మేఘాలయ సహజ సౌందర్యాన్నీ ఆస్వాదించవచ్చు.

మోరే, మణిపూర్: మణిపూర్‌లోని ఒక చిన్న పట్టణం మోరే. ఇది భారత్‌ను మయన్మార్‌తో కలుపుతుంది. భారత్-మయన్మార్-థాయిలాండ్ రహదారి వెంట ఒక ముఖ్యమైన వాణిజ్య కేంద్రంగా ఉన్నది. ఈ పట్టణంలో అడుగడుగునా భారత్-బర్మాల మిశ్రమ సంస్కృతి కనిపిస్తుంది. ముఖ్యంగా వస్త్రాలు, హస్తకళలు, వంటకాలలో.. మయన్మార్ సంప్రదాయాలు కట్టిపడేస్తాయి. ఈ పట్టణాన్ని సందర్శించేవారికి.. పొరుగు దేశాల మధ్య వాణిజ్యం, సంస్కృతి ఎలా సాగుతుందో అనుభవంలోకి వస్తుంది.

జైగావ్, పశ్చిమ బెంగాల్: భూటాన్ సరిహద్దులో సందడిగా ఉండే భారతీయ పట్టణం.. జైగావ్. ఇది భూటాన్‌కు ప్రవేశ ద్వారం కూడా! ఈ ప్రదేశాన్ని సందర్శిస్తే.. రెండు దేశాల సంస్కృతులనూ తెలుసుకోవచ్చు. టిబెటన్ రుచులను ఆస్వాదించవచ్చు. ప్రశాంతమైన మఠాలతోపాటు మంచు పర్వతాల అంచున ఉన్న జీవితాలను స్పృశించవచ్చు. సందడిగా ఉండే కలర్‌ఫుల్ మార్కెట్లు, టిబెట్ తినుబండారాలు, వారి వస్త్రశైలిలో ప్రత్యేకమైన సాంస్కృతిక సమ్మేళనాన్ని కళ్లారా వీక్షించవచ్చు. జైగావ్ వీధుల్లో సందర్శిస్తుంటే, ఆహారం మొదలుకొని వాస్తుకళ దాకా.. భారత్-భూటాన్ సంస్కృతులు ఎంతగా కలిసిపోయాయో గమనించవచ్చు.

# వరంగల్ లో రైల్వే మెగా డిపో


వరంగల్ : తెలుగు రాష్ట్రాల్లో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా సామర్థ్యం పెంచేందుకు రూ.1,361 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ.908 కోట్లతో మహబూబాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలోనే తొలిసారిగా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కానుంది. ఇది రైళ్ల నిర్వహణను వేగవంతం చేసి, ఉపాధి అవకాశాలను పెంచుతుంది.దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా రైళ్ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా రూ.1,361 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సౌత్ సెంట్రల్ రైల్వే మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం నిధుల్లో సింహభాగం అంటే రూ.908.15 కోట్లు తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మహబూబాబాద్‌లో మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కోసం కేటాయించారు. సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలో ఈ తరహా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ఈ మెగా డిపో అందుబాటులోకి వస్తే సరకు రవాణా రైళ్లకు సంబంధించి అన్ని రకాల కీలక నిర్వహణ పనులు ఇక్కడే జరుగుతాయి. ఇందులో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్, రెగ్యులర్ ఓవర్ హాలింగ్ వంటి ప్రధాన నిర్వహణ కార్యకలాపాలు, అలాగే సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి అత్యాధునిక సదుపాయాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా సరకు రవాణా రైళ్ల మరమ్మత్తులు, తనిఖీలు మరింత వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయి.అంబ్రెల్లా వర్క్స్ కింద మంజూరైన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు ఎంతో బలాన్నిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు విస్తరించడం వలన రైళ్ల ఆలస్యం తగ్గుతుందని.., సరకు రవాణా వేగం పెరుగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాకు ఈ డిపో రాకతో ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక పారిశ్రామికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని అంటున్నారు. ఈ మెగా డిపో ద్వారా సరకు రవాణా వ్యవస్థ మరింత పటిష్టమై, కేంద్ర ప్రభుత్వ గతిశక్తి మిషన్ లక్ష్యాలను చేరుకోవడానికి సౌత్ సెంట్రల్ రైల్వేకు ఒక కీలకమైన చర్యగా పరిగణించవచ్చునని చెబుతున్నారు. త్వరలోనే ఈ రైల్వే మెగా డిపో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

ముందుకు సాగని కాజీపేట రైల్వే పనులు: కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద చేపట్టిన సుమారు రూ.36 కోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభమై సంవత్సరం దాటినా.. ఒక్క రెండో తరగతి వెయిటింగ్ హాల్ మినహా మిగతా నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, షెడ్ల నిర్మాణం, ఆధునిక కాలినడక వంతెన, స్టేషన్ ప్రాంగణం విస్తరణ వంటి పనులను ఈ పథకంలో భాగంగా చేపట్టారు. అయితే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని జనగామ, వరంగల్ రైల్వే స్టేషన్లకు పంపిణీ చేయడంతో పనుల వేగం తగ్గిందని తెలుస్తోంది. నిధుల కొరత కారణంగానే పనులు మధ్యలో ఆగిపోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి.కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి నిత్యం సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా, స్టేషన్ ప్రాంగణంలో మొదలుపెట్టిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా, ప్లాట్‌ఫారాలపై షెడ్లు సరిగా లేకపోవడంతో వర్షం పడితే ప్రయాణికులు తడిసిపోతున్నారు. మరుగుదొడ్లు కూడా నిర్మాణ దశలో ఉండటంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అభివృద్ధి పనుల్లో ప్రధాన అడ్డంకులుగా కొన్ని కార్యాలయాల తరలింపు నిలిచింది.ఒకటో నంబరు ప్లాట్‌ఫారం చివర ఉన్న రైల్వే మెయిల్ సర్వీసు కార్యాలయాన్ని తొలగించి, ప్లాట్‌ఫారాన్ని విస్తరించాల్సి ఉంది.

కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ.. గుత్తేదారు దాన్ని అప్పగించకపోవడంతో ఆర్ఎంఎస్ తరలింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోంది. రైల్వే స్టేషన్ ప్రాంగణం పూర్తిగా అస్తవ్యస్తంగా, గుంతలమయమైన రోడ్డుతో వాహనాల రాకపోకలకు కష్టంగా ఉంది. ఇక్కడ ఉన్న రన్నింగ్ రూం, ఆర్పీఎఫ్ కార్యాలయాన్ని తొలగించాల్సి ఉంది. ఈ ఆర్పీఎఫ్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనాన్ని ప్లాట్‌ఫారం మీద నిర్మించాల్సి ఉంది. దీనికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.మొదట స్టేషన్ లోపలి పనులను ప్లాట్‌ఫారాలు, షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్ట్‌లు/ఎస్కలేటర్‌లు పూర్తి చేసి, ఆ తర్వాత స్టేషన్ ముందు భాగాన పనులు చేపట్టాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, ఈ పనుల ఆలస్యం మాత్రం ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారులు త్వరితగతిన నిధులు విడుదల చేసి.. పనుల్లో వేగం పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# నగరానికి మరో ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థ

విశాఖపట్టణం,: సాగర తీర నగరం విశాఖలో ఇదివరకే ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేయబోతుంది. రూ.16 వేల కోట్లతో సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో అనుమతి తీసుకుంది. తాజాగా విశాఖపట్నం నగరానికి మరో ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థ రాబోతోంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏఐ పవర్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపింది. దాని ద్వారా ఏఐ టెక్నాలజీతో విశాఖలో వేలాది కొత్త ఉద్యోగాలు రానున్నాయి.1,000 మెగావాట్ల డేటా సెంటర్ కోసం రైడెన్ సంస్థ రూ.87,250 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. వచ్చే రెండున్నరేళ్లలో మొదటి దశ యూనిట్‌ను పూర్తి చేయాలని సంస్థ తమ ప్రతిపాదనల్ని ఏపీ ప్రభుత్వానికి పంపింది. గూగుల్ సంస్థ కూడా విశాఖపట్నంలో రూ.52 వేల కోట్లతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్‌కు నిర్ణయం తీసుకుంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ సైతం విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంతో ప్రభుత్వం ఆ సంస్థతో చర్చలు జరుపుతోంది. అందుకు సంబంధించి స్థలం, అనుమతలపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవెట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నం జిల్లాలో 3 చోట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలని భావిస్తోంది. ఇందుకోసం తర్లువాడలో 200 ఎకరాలు, రాంబిల్లి అచ్యుతాపురం క్లస్టర్‌లో 160 ఎకరాలు, అడవివరంలో 120 ఎకరాలు కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించి, రెండున్నరేళ్లలో మొదటి దశ పనులు పూర్తిచేయనుంది. రైడెన్ సంస్థ ప్రస్తావించింది. 2026 మార్చి నాటికి నిర్మాణాలు ప్రారంభించి, 2028 జులై నాటికి పనులు పూర్తిచేసి కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రతిపాదనలు పంపింది. రైడెన్ సంస్థ ఏర్పాటు చేయనున్న 3 డేటా సెంటర్లకు దాదాపు 2,100 మెగావాట్ల విద్యుత్ అవసరం. విద్యుత్ సంస్థల నుండి తీసుకోవాలని సంస్థ భావిస్తోంది. తర్లువాడలో 929 మెగావాట్ల విద్యుత్, రాంబిల్లి డేటా సెంటర్‌కు 697 మెగావాట్ల విద్యుత్, అడవివరంలో 465 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని సంస్థ వెల్లడించింది. అమెరికాకు చెందిన గూగుల్ ఎల్ఎల్‌సీకి అనుబంధ సంస్థగా రైడెన్ ఏపీఏసీ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ కంపెనీ ఉంది. ఇది సింగపూర్‌కు చెందిన కంపెనీ. రైడెన్ సంస్థ నాస్‌డాక్ స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల జాబితాలో ఉన్నామని ఏపీ ప్రభుత్వానికి తెలిపింది.ఈ కంపెనీ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో మెజారిటీ వాటాదారు. రైడెన్ ఏపీఏసీ విశాఖలో ఏఐ డేటా సెంటర్ కోసం నిధులు ఇవ్వనుంది.





# అరకు పర్యాటకులకు కారివాన్..

విశాఖపట్టణం, : విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సంద ర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. ఒఖుఆఅతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. ఒఖుఆఅ ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళ్తుంది.ఆంధ్రప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాట కాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్‌లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు. అయితే ఇప్పటికే వీకెండ్‌లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళ్తున్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు.



పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురళీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు.పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్‌ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్‌లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.

# పక్కాగా టీటీడీపీ ప్లాన్..!




హైదరాబాద్,: ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం పార్టీకి ఘనమైన చరిత్ర ఉంది. పార్టీ ఏర్పాటు చేసిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చింది. ఎన్నో సంక్షోభాలను దాటుకొని ప్రధాన పార్టీగా నాలుగు దశాబ్దాల పాటు తన ఉనికి చాటుకుంటూ వస్తోంది. కానీ తెలంగాణలో ప్రస్తుతం గడ్డ పరిస్థితులను ఎదుర్కొంటోంది. కనీసం ఆ పార్టీ విభాగానికి తెలంగాణ నుంచి అధ్యక్షుడు లేకపోవడం గమనార్హం. చివరిగా కాసాని జ్ఞానేశ్వర్ 2023 ఎన్నికల వరకు తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా ఉండేవారు. కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయడానికి నిరాకరించడంతో ఆయన తన అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అది మొదలు ఎంతవరకు అధ్యక్ష పదవి భర్తీ చేయలేదు. ఇది నిజంగా తెలుగుదేశం పార్టీకి పెద్ద లోటు తెలంగాణలో.. తాజాగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. సెటిలర్స్ ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తప్పకుండా పోటీ చేయాలని తెలంగాణ నేతలు కోరారు. కానీ పార్టీ అధినేత చంద్రబాబు నో చెప్పారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి చాలా చరిత్ర ఉంది. బలమైన ఓటు బ్యాంకు దాని సొంతం. కానీ కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు తర్వాత తెలుగుదేశం పార్టీకి తెలం గాణలో దెబ్బ తగులుతూ వస్తోంది. 2014 వరకు గణనీయమైన పాత్ర పోషించిన తెలుగుదేశం పార్టీ ఊపిరిని తీయడం ప్రారంభిం చారు కెసిఆర్. తెలుగుదేశం పార్టీని దెబ్బ కొట్టి.. తన టిఆర్ఎస్ను బలోపేతం చేసి.. రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఓడిపోయారు. అయినా సరే తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు టిడిపి నాయకత్వం ఇష్టపడడం లేదు. దానికి కారణాలు కూడా తెలియడం లేదు.తాజాగా జూబ్లీహిల్స్ (ఉప ఎన్నికలు నేపథ్యంలో తెలంగాణ టిడిపి నేతలు చంద్రబాబును కలిశారు. పోటీ చేద్దామన్న ప్రతిపాదన పెట్టారు. అయితే బిజెపితో పొత్తు ఉన్న నేపథ్యంలో.. ఆ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్న తరుణంలో.. తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ వద్దని చంద్రబాబు వారిని వారించారు. అయితే ఈ విషయంలో తెలంగాణ టిడిపి నేతలు సైలెంట్ అయ్యారు. అలా అయితే తెలంగాణ టిడిపి అధ్యక్ష పదవిని భర్తీ చేయాలని వారు అధినేతను కోరారు. కానీ చంద్రబాబు మాత్రం ముందుగా పార్టీ బలోపేతం చేయండి.. తరువాత చూద్దాం.. బలమైన నేతను అధ్యక్షుడిగా నియమిద్దాం అంటూ వారిని సముదాయించారు. అసలు చంద్రబాబు మధ్యలో ఏముందో తెలియక తెలంగాణ టిడిపి నేతలు అయోమయానికి గురయ్యారు. ఏం చేయాలో తెలియక సమావేశం నుంచి నిష్క్రమించారు. 1983 నుంచి 2014 వరకు తెలంగాణలో ప్రధాన పార్టీగా తెలుగుదేశం ఉండేది. అయితే రాష్ట్ర విభజన తో ఏపీకి మాత్రమే పరిమితం అయింది. అయితే 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం నామమాత్రంగానే తెలంగాణలో పోటీ చేసింది. కెసిఆర్ తో ఉన్న అవగాహనతో అటు తరువాత పూర్తిగా వైసిపి తన రాజకీయ కార్యకలాపాలను ముగించింది. పోనీ వైసీపీ మాదిరిగా తెలంగాణ రాజకీయాలకు టిడిపి దూరంగా జరగలేదు.

# గుంపులుగా శునకాలు..

# భయపెడుతున్న జనాలు

## పట్టించుకోని అధికారులు





రాయపోల్: వాడవాడల్లా కుక్కలు గుంపులుగా తిరుగుతూ జనాన్ని భయపెడుతున్నాయి. దీంతో రోడ్లపై తిరగాలంటేనే ప్రజలు, ప్రయాణికులు జంతుకుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో కుక్కల బెడద నెలకొన్నది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో రోడ్డుపై నిత్యం కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బందిగా మారింది. మటన్ షాపులు, చికెన్ దుకాణాలతోపాటు ఫంక్షన్ హాల్ ఉండడంతో కుక్కల బెడదా మరింత తీవ్రంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. గతంలో కుక్కలు కాటు వేసి హాస్పిటల్ పాలైన ఘటనలు అనేకం ఉన్నాయి. మండలంలోని మొత్తం 19 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. అన్ని గ్రామాల్లో దాదాపు 3 వేల కుక్కలు ఉంటాయని ప్రజలు చెబుతున్నారు. శునకాలు ఎక్కడపడితే అక్కడ గుంపులు గుంపులుగా ఉండడంతో మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల వెళ్లాలంటే విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. కుక్కలు ఎప్పుడు తమపై దాడి చేస్తాయో అని భయపడుతున్నారు. మటన్ చికెన్ వ్యక్తపదార్థాలు వేస్తూ ఉండడంతో తినడానికి అక్కడికి చేరిపోయి కుక్కలు రెచ్చిపోతున్నాయి.


పాఠశాలల ప్రధాన కుడళ్లు, రహదారులు కల్వర్టులు, వంతెనల వద్ద సేద తీరుతూ భయాందోళనలను కలిగిస్తున్నాయి. యజమానులు కుల్లిన వ్యర్థ పదార్థాలు వంతెనలు, కల్వర్టులు, కుంటలు తదితర వాటిలో వదిలిపెడుతున్నారు. దీంతో దారి వెంట వచ్చే పాదాచారులు, వాహనాదారులు కుక్కల భయంతో వనికి పోతున్నారు. కొన్నిచోట్ల కుక్కలు వాహనాదారుల వెంటపడి తరుముతూ ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. వాటి నుంచి తప్పించుకునే క్రమంలో వాహనాల స్పీడు పెంచుతూ అదుపుతప్పి ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. గ్రామాల్లో కుక్కల బెడద లేకుండా చేయాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆ ..ఆటో డ్రైవర్ కోటీశ్వరుడు

## సోషల్ మీడియా పోస్ట్‌తో షాక్

బెంగుళూరు, : సాధారణ ఆటో డ్రైవర్ కోట్లకు పడగలెత్తిన విషయం ఆశ్చర్యంకలిగిస్తోంది. ఒక ఆటో డ్రైవర్ మహా అయితే రూ.10 వేల నుంచిరూ.30 వేల వరకు సంపాదిస్తుంటాడు. ఇక కొన్నిసార్లు ప్యాసింజర్లు లేకపోతే ఆటోవాలా పరిస్థితి అంతంతే. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో రోజంతా కష్టపడుతూ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తుంటారు. ట్రాఫిక్‌లో నానాఅవస్థలు పడుతూ, ప్యాసింజర్ల కోసం ఆరాటపడడడంలోనే రోజంతాగడిచిపోతుంది. ఇంటి ఖర్చులు, అప్పులు పోనూ చేతికి మిగిలేది అంతంతే. ఇక తెలుగు రాష్టాల్లో అయితే చెప్పనక్కర్లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలై నప్పటి నుంచి ఆటో నడుపుకునే వారి పరిస్థితి మరింత దిగజారింది. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకు న్నారు. ఇదిలా ఉంటే.. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ ప్యాసింజర్‌కు వినూత్న అనుభవం ఎదురైంది. కార్పొరేట్ మేనేజర్ కంటే ఎక్కువగా ఆటో డ్రైవర్ డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిసి ఒక్కసారిగా అవాక్క య్యాడు. కర్ణాటక రాజధాని బెంగుళూరుకు చెందిన ఆకాష్ ఆనందానీ అనే వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసి షాక్ తింటున్న యూజర్లు షేర్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఆఫీస్ పనికోసం వెళ్తున్న ఆకాష్ ఆనందానీ, ఆటోలో బయల్దేరాడు. ఆటోవాలా పక్కన కూర్చొని ఆటో నడుపుతుండగా అతని చేతికున్న యాపిల్ వాచ్, ఎయిర్ పోడ్స్ చూసి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆటో డ్రైవర్‌కి యాపిల్ వాచ్ ఏంటని.. పూర్తి విషయాలు తెలుసుకుందామని అతనిని అడిగాడు. ఆటోడ్రైవర్ సమాధానాలు విని ఆ ప్యాసింజర్ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. తనకు రూ.4-5 కోట్ల విలువచేసే రెండు ఇళ్లు ఉన్నాయని, వాటిని అద్దెకు ఇస్తే నెలకు రూ.2-3 లక్షల ఆదాయం వస్తుందని ఆటోవాలా చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఆర్టిఫిషల్ ఇంటెలీజెన్స్ స్టార్టప్ కంపెనీలో భారీ పెట్టుబడి సైతం పెట్టినట్లు చెప్పాడు. వారం మొత్తం తాను ఆటో నడపనని.. కేవలం వారాంతంలో మాత్రమే తాను ఆటో నడుపుతానని చెప్పుకొచ్చారు. ఆటో డ్రైవర్ చెప్పిన విషయాలకు నివ్వెరపోయిన ఆ ప్యాసింజర్.. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయింది.

# తెలంగాణలో డిజిటల్ హైవేలు!



హైదరాబాద్, : తెలంగాణలో రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్ ఎక్స్‌ప్రెస్‌వేలో విజయవంతమైన ఈ టెక్నాలజీని నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలోనూ అమలు చేయనుంది. ఇది ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి, ప్రమాదాల నివారణకు కీలకం కానుంది.తెలంగాణలో రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో నూతనంగా నిర్మించబోయే పలు జాతీయ రహదారులపై కృత్రిమ మేధ ఆధారిత అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అందుబాటులోకి రానుంది. ఢిల్లీ-గురుగ్రామ్‌లను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేపై ఈ అధునాతన టెక్నాలజీ విజయవంతం కావడంతో రాష్ట్రంలోనూ దీన్ని అమలు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ అత్యాధునిక వ్యవస్థ ముఖ్యంగా జాతీయ రహదారుల పర్యవేక్షణ, ప్రమాదాల తక్షణ గుర్తింపునకు కీలకంగా మారనుంది. ఈ రహదారులను డిజిటల్ హైవేలుగా పిలుస్తారు. వీటిని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించి, పోలీసు, రవాణా శాఖలతో పూర్తి సమన్వయంతో పర్యవేక్షించనున్నారు. హైదరాబాద్-విజయవాడ రహదారి ప్రస్తుతం నాలుగు వరుసలుగా ఉండగా.. దీన్ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియాసన్నాహాలు చేస్తోంది. కన్సల్టెన్సీ డీపీఆర్ సమర్పించడంతో త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నారు. ఈ విస్తరణ పూర్తయిన తర్వాత ఇక్కడ యిటూ అందుబాటులోకి వస్తుంది. ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగం, దక్షిణభాగం మొత్తం ంఎ టెక్నాలజీ పర్యవేక్షణలో ఉండనుంది. ఇప్పటికే ఉత్తరభాగానికి టెండర్లు పిలవగా.. నాలుగు నుంచి ఆరు వరుసలుగా మార్చేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయి. ఔఊ-44 పరిధిలోని నాగ్‌పూర్-హైదరాబాద్-బెంగళూరు మార్గంతో పాటు ఖమ్మం-దేవరపల్లి రహదారిలోనూ ఈ టెక్నాలజీని అమలు చేయడానికి నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా సిద్ధమవుతోంది.నేషనల్ హై వే ఆధారటీ ఆఫ్ ఇండియా, మోర్త్ వర్గాలు భవిష్యత్తులో మంజూరు చేసే అన్ని కొత్త జాతీయ రహదారుల్లో ఇదే సాంకేతికతను ఉపయోగిస్తామని స్పష్టం చేశాయి.ఏటీఎంఎస్ వ్యవస్థలో భాగంగా డిజిటల్ హైవేలపై 360 డిగ్రీల కోణంలో పనిచేసే అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. కృత్రిమ మేధ సాయంతో ఈ కెమెరాలు నిరంతర నిఘా ఉంచుతాయి. సీటుబెల్ట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించి వేగం వంటి ప్రతి ట్రాఫిక్ ఉల్లంఘన వివరాలు ఏఐ ద్వారా తక్షణమే రికార్డు అవుతాయి. ఈ సమాచారం కమాండ్ కంట్రోల్ కేంద్రానికి చేరగానే నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే జరిమానా విధిస్తారు.

# స్ట్రాటజీ మార్చుకుంటూ..




కాకినాడ, : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మౌనంగా ఉంటూనే తన పని చేసుకు పోతున్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే ఆయన ఆవేశాలకు లోనయి అనవసర రాజకీయ రచ్చకు కారణమవ్వదలచుకోలేదు. కూటమిలో మిత్రపక్షంగా ఉన్న తమ పార్టీ బలోపేతమయిదే వాళ్లే దిగి వస్తారన్న అంచనాలో పవన్ కల్యాణ్ ఉన్నారు. మరొకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతుండటంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉంటే తప్ప తాము కోరినన్ని స్థానాలు సాధించే అవకాశం లేదని ఆయన గ్రహించినట్లుంది. ఇలాగే ఉంటే ఆ 21 నియోజకవర్గాలకే తమను వచ్చే ఎన్నికలకు కూడా పరిమితం చేసే ప్రమాదం లేకపోలేదన్న సంకేతాలు ఆయనకు అందాయని అంటున్నారు. జగన్ ను ఏ ఎన్నికల్లోనైనా ఎదుర్కొనాలంటే కూటమి బలంగా ఉండాలి. కలసి ఉండాలి. మిత్ర ధర్మాన్ని అందరూ పాటించాల్సిందేనని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. అందుకోసమే మాటల్లో కాకుండా చేతల్లో చూపించినప్పుడే తమకు విలువ ఉంటుందని భావించి ఇక నేరుగా రంగంలోకి దిగనున్నారు. గత ఎన్నికల్లో కేవలం 21 నియోజకవర్గాలకు మాత్రమే జనసేన పోటీ చేసి అన్నింటిలో విజయం సాధించింది. రెండు పార్లమెంటు నియోజక వర్గాల్లోనూ గెలిచింది. అయితే అదే మాషా ప్రకారం తమపార్టీకి నామినేటెడ్ పదవులు దక్కుతుండటంతో జనసైనికుల్లో కొంత అసహనం ఏర్పడింది. జనసైనికులు అనేక నియోజకవర్గాల్లో పదవులు దక్కలేదన్న అసంతృప్తితో ఉన్నారు. . ఇది గమనించిన పవన్ కల్యాణ్ పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నా రు. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ పర్యటనలు సాగనున్నాయి. జిల్లాల పర్యటన షెడ్యూల్ ఉపముఖ్యమంత్రి కార్యాలయం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్లనున్న పవన్‌కల్యాణ్ అస్వస్థతకు గురైన విద్యార్థుల గురుకుల పాఠశాలను పరిశీలించనున్నారు. విద్యార్థినులతో మాట్లాడతారు. రేపు పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తారు. జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. ఉప్పాడ మత్స్యకారులతో సమావేశం కానున్నా రు. తర్వాత ప్రకాశం జిల్లాలోనూ పవన్ పర్యటన ఉండనుంది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో బొండా ఉమామహేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకోకపోయినా, తన సోదరుడు చిరంజీవిపై నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు మాత్రం ఒకింత మనస్థాపానికి గురి చేశాయంటున్నారు. అయితే తన నిర్ణయం కూటమి ఐక్యతను దెబ్బతీస్తుందని భావించి మౌనంగా ఉన్నారని అంటున్నారు. చంద్రబాబు నాయుడు తన ఇంటికి వచ్చి పరామర్శించి వెళ్లడం ఓకే గాని, కనీసం సభలో చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను బాలకృష్ణ చేత వెనక్కు తీసుకునేలా చేయలేకపోయారన్న అసంతృప్తి ఆయనలో స్పష్టంగా కనిపిస్తుందని పార్టీ నేతలే చెబుతున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బయటపడటం భావ్యం కాదని, ఆలోచించి తీసుకోవా ల్సిన నిర్ణయం కావడంతో ఆయన మౌనంగా ఉన్నారంటున్నారు జనసేన నేతలు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎన్ వర్మకు గన్ మెన్ లు కేటాయించ డంతో పాటు తన నియోజకవర్గంలోనే తనకు ఇబ్బందులు టీడీపీ వల్లనే కలుగుతున్నాయని ఆయన గట్టిగా భావిస్తున్నారు. పిఠాపురంలో తనకు వైసీపీ శత్రువు కాదని, ఇప్పుడు టీడీపీ నేతలే శత్రువులుగా తయారయ్యారన్న భావనలో పవన్ ఉన్నట్లు కనపడుతుందని చెబుతు న్నారు. అయితే ఎవరి పార్టీ నిర్ణయం వాళ్లది. అందుకే ఒకరి పార్టీ విషయంలో మరొకరు వేలు పెట్టడం సరికాదన్న అభిప్రాయంలో పవన్ కల్యాణ్ మాట్లాడటం లేదని జనసేనకు చెందిన కీలక నేత ఒకరు అన్నారు.

భవిష్యత్ లో మరింతగా ముదిరితే అప్పుడు నేరుగా చంద్రబాబు వద్దనే పంచాయతీని పెట్టి తేల్చుకోవాలన్న అభిప్రాయంతో పవన్ కల్యాణ్ ఉన్నారని తెలిసిందిజనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోనే ఆయన భేటీలు జరగనున్నాయి. గ్రౌండ్ లెవెల్ లో నాయకత్వం బలహీనంగా ఉంటే కూటమిలోని పార్టీలు కూడా తమను ఆడించే అవకాశముందని భావించిన పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటనలను ఎంచుకుంటున్నట్లు కనపడుతుంది.

# విన్నపాలు వినవలె

## కైకలూరును కృష్ణాలో కలపండి

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు జిల్లాలో ఉండటం వల్ల నీటి సమస్యలు వస్తున్నాయని, పాలన సరిగా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్విభజన మరోసారి తెరపైకి వచ్చింది.. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించడంతో పలు డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. కొత్త జిల్లాల ఏర్పాటు, పేర్లు మార్పులు, సరిహద్దులు మార్పులు, రెవెన్యూ డివిజన్ల అంశాలు పరిశీలించాలని రిక్వెస్ట్‌లు వస్తున్నాయి. తాజాగా కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని ప్రజలు కోరుతున్నారు. కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలు కృష్ణా జిల్లాలో కలవాలని ప్రజలు కోరుతున్నారు. ముదినేపల్లి మండలం గుడివాడకు దగ్గరగా ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు కృష్ణా జిల్లాలో కలపాలని మొదటి నుండి కోరుతున్నారు. మిగిలిన మూడు మండలాల ప్రజలు కూడా ఇదే డిమాండ్ చేస్తున్నారు. రైతులు కూడా కృష్ణా జిల్లాలో కలపాలని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ జిల్లాల విభజన చేస్తుండటంతో ప్రజల ఆశలు చిగురించాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలిపితే తమకు మేలు జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యుడైన మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అంతేకాకుండా, ఆయనకు రాతపూర్వకంగా లేఖ కూడా పంపించారు. ప్రజల కోరిక మేరకు, ఎమ్మెల్యే సిఫార్సు ఉండటంతో ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలుపుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్. ప్రభుత్వం కచ్చితంగా కైకలూరు నియోజక వర్గాన్ని కృష్ణా జిల్లాలో విలీనం చేస్తుంది అన్నారు.కైకలూరు నియోజకవర్గాన్ని ఏలూరులో విలీనం చేయడంతో నీటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లాలో నీటి వనరులు ఉండగా, కైకలూరును ఏలూరులో కలపడం వల్ల నీటి కోసం ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. కృష్ణా నది నుండి కైకలూరులోని నాలుగు మండలాలకు నీరు రావాల్సి ఉంది. రెండు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే నీరు అందుతుంది. కైకలూరు శివారు ప్రాంతం కావడంతో నీటి ఇబ్బందులు తప్పవని ప్రజలు అంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తాగడానికి నీరు కూడా దొరకదని భయపడుతున్నారు. ప్రస్తుతం నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు చెబుతున్నారు. కృష్ణా నది నుండి కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని కాల్వలకు నీరు రావాలని ఉంది.కైకలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాలన సరిగా జరగడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. అధికారులు ఇక్కడ పనిచే యడానికి ఇష్టపడటం లేదట. దీనికి కారణం ఏలూరు జిల్లాలో ఉండటం.బదిలీ అయితే కృష్ణా జిల్లాలోని కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తుందని అధికారులు భావిస్తున్నారట. దీంతో కైకలూరును కృష్ణా జిల్లాలో కలపాలని కోరుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో చూడాలి. ఈ విషయం కమిటీ దృష్టికి రాగా.. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# సినిమా..

## వార్ 2 ఫెయిల్యూర్ తర్వాత కియారా అద్వానీకి ఎదురుదెబ్బలు



బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారారు. భారీ అంచనాలతో విడుదలైన వార్ 2 సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా విఫలమవడంతో, కియారాకు భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో అనేక అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నట్లు సమాచారం. హృతిక్ రోషన్ - ఎన్టీఆర్ మల్టీస్టారర్ గా తెరకెక్కిన వార్ 2 చిత్రం ఆగస్టు 14న గ్రాండ్‌గా విడుదలై మొదటి వీకెండ్ వరకూ చక్కటి కలెక్షన్లను రాబట్టింది. అయితే ఆ తర్వాత కలెక్షన్స్ డ్రాప్ కావడంతో భారీ నష్టాలు మిగిలాయి. ఇదే సమయంలో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ చిత్రం డిజాస్టర్ కావడంతో అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. వార్ 2 విఫలమైన తర్వాత YRF స్పై యూనివర్స్ ప్రాజెక్టులపై మళ్లీ వ్యూహాలు పునః సమీక్షించబడుతున్నాయని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. కియారా అద్వానీతో వైఆర్ఎఫ్ మూడు సినిమాల డీల్ చేసినట్లు సమాచారం. స్పై యూనివర్స్ లో ప్రధాన మహిళా పాత్రల కోసం ఆమెను ఎంపిక చేసినప్పటికీ, తాజా ఫలితంతో ఆ కాంట్రాక్ట్ రద్దు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వార్ 2 చిత్రంలో కియారా తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కెరీర్‌లో తొలిసారి బికినీ లుక్ లో కనిపించారు. కానీ కథా బలం లేకపోవడంతో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయడంలో సినిమా విఫలమైంది. ఫలితంగా కియారాపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల తల్లి అయిన కియారా, ప్రస్తుతం మేటర్నిటీ బ్రేక్ తీసుకున్నారు. ఈ కారణంగా కూడా ఆమె కొత్త సినిమాలకు కొంత విరామం ఇచ్చారు. ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, వైఆర్‌ఎఫ్ సంస్థ స్పై యూనివర్స్‌లో తదుపరి ప్రాజెక్టులకు కొత్త భామలని ఎంపిక చేయాలని చూస్తుందనే టాక్ వినిపిస్తుంది. వార్ 2 పరాజయం తర్వాత బాలీవుడ్ లో హై బడ్జెట్ యాక్షన్ సినిమాలపై మరోసారి సమీక్ష ప్రారంభమైందని తెలుస్తోంది. ప్రేక్షకులు కొత్త కథలు, లోతైన భావోద్వేగాలు కోరుకుంటున్నారు అని నిర్మాతలు విశ్లేషిస్తున్నారు. తారల గ్లామర్ మాత్రమే కాదు, కథకు బలం అవసరం అనే విషయాన్ని ఈ ఫలితం మళ్లీ రుజువు చేసింది. మరి వార్ 2 ఫెయిల్యూర్ కియారాకు ఎంత వరకూ ఇబ్బంది కలిగిస్తుందో వేచి చూడాల్సిందే. YRF అధికారికంగా కాంట్రాక్ట్ గురించి ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, బాలీవుడ్ బిజినెస్ వర్గాల్లో గుసగుసలు

## విశ్వక్ సేన్‌తో నిహారిక రొమాంటిక్ మూమెంట్..





టాలీవుడ్‌లో మెగా కుటుంబం గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. చిరంజీవి మెగాస్టార్‌గా ఓ వెలుగు వెలుగుతుండగా, ఆయన బాటలో ఇండస్ట్రీకి వచ్చిన చాలా మంది హీరోలు అశేష ప్రేక్షకాదరణ సంపాదించారు. ఈ ఫ్యామిలీ నుండి హీరోలు చాలా మంది ఇండస్ట్రీకి వచ్చిన హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది మాత్రం మెగా డాటర్ నిహారిక కొణిదెల మాత్రమే. తొలుత యాంకర్‌గా రాణించిన ఈ భామ హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటించినా పెద్దగా విజయాలను అందుకోలే కపోయింది. అయితే ఇటీవల నిర్మాతగా మారిన ఆమెకు ఆ రంగంలో మంచి విజయం దక్కింది. ప్రస్తుతం సినిమాలతో పాటు నిర్మాతగాకూడా బిజీగా గడుపుతోంది. ఇలాంటి సమయంలో నిహారిక, టాలీవు డ్ యంగ్ హీరో విశ్వక్ సేన్‌తో కలిసి ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో ఇద్దరూ రొమాంటి క్‌గా కనిపించడంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. “ఇది ఎప్పుడు షూట్ చేశారు?”, “ఇద్దరికీ ముందే పరిచయం ఉందా?” అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.అయితే ఆ వీడియో చూస్తే ఇద్దరూ సినీ ఇండస్ట్రీలోకి రాకముందు చేసిన వీడియో అని అర్థమవుతోంది. అయినప్పటికీ ఈ పాతవీడియో మళ్లీబయటకురావడంతో అభిమాను ల్లో పెద్ద చర్చకు దారితీసింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే, నిహారిక కాలేజీ రోజుల్లో విశ్వక్ సేన్‌కు సీనియర్‌గా ఉన్నట్టు ఒక సినిమా ఈవెంట్‌లో చెప్పింది. ఇప్పుడు ఆ సీనియర్–జూనియర్ జంట వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతూ హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం విశ్వక్ సేన్ టాలీవుడ్ యువ హీరోలలో వన్ ఆఫ్ ది బెస్ట్‌గా హీరోగా ఉన్నాడు. మనోడు ఎంతో డెడికేషన్‌తో సినిమాలు చేస్తున్నా కూడా సరైన సక్సెస్‌లు రావడం లేదు. దీంతో ఆయన ఫ్యాన్స్ కూడా నిరాశలో ఉన్నారు. తదుపరి చిత్రంతో అయిన విశ్వక్ సేన్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## యాక్టింగ్‌లో ఆ ఇద్దరు మాస్టర్స్..!



షరతులచిట్టా విప్పి సందీప్‌రెడ్డి వంగా ఆగ్రహానికి గురై ‘స్పిరిట్’ అవకా శాన్ని చేజార్చుకున్న బాలీవుడ్ భామ దీపికా పదుకొనే.. రీసెంట్‌గా అల్లుఅర్జున్, అట్లీ సినిమాకు సైన్‌చేసింది. దాంతో ఒకచోట పోగొట్టుకున్న అవకాశం మరోచోట దక్కినట్టయ్యింది ఈ అందాలభామకు. ‘కల్కి 2898ఏడీ’లో ప్రభాస్..అట్లీ సినిమాతో బన్నీ.. ప్రస్తుతానికి టాలీవుడ్‌కిచెందిన ఇద్దరు అగ్రహీరోలు కవర్ అయిపోయారు. అయితే..దీపికా తీరు చూస్తుంటే వీరిద్దరితో ఆగేలా లేదు.టాలీవుడ్ అంతా కవర్ చేసేందుకు ప్రణాళికలే రచిస్తున్నట్టుంది ఈ బెంగళూరు భామ.రీసెంట్‌గా ఓఇంటర్వ్యూలో ‘నేను టాలీవుడ్‌లో మహేష్, తారక్‌ల అభిమానిని. వారిద్దరూ నటనలో మాస్టర్స్. వారితో కలిసి నటించాలనుంది.’ అంటూ పేర్కొన్నది. దీపికా నోటి వెంట మహేష్, తారక్‌ల ప్రస్తావనరావడం ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైం ది. గతంలోటాలీవుడ్‌లో మీకెవరు తెలుసు? అనడిగితే ‘మహేష్’ అని అదోలా నవ్వుతూ.. మిగతా హీరోలెవరూ తెలీనట్టు ప్రవర్తించిన దీపిక.. ఇప్పుడు టాలీవుడ్ హీరోలకు భజన చేయడం చూసి.. ‘మార్పు మంచిదే’ అంటూ వెటకారంగా కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

## అతను అమ్మాయిల పిచ్చోడు..





వైల్డ్ కార్డ్ ఎంట్రీతో కలకలలాడుతోంది. మొత్తం ఇంట్లో 16 మంది కంటెస్టెంట్స్ ఉండగా.. వైల్డ్ కార్డ్ ద్వారా వచ్చిన వారు మొదటి రోజే ఆట మొదలెట్టారు. పాత కంటెస్టెంట్స్ కంటే ఎక్కువ పాపులారిటీ, ప్రేక్షకుల దృష్టిలో పడేందుకు తెగ ట్రై చేస్తున్నారు. ఇక వచ్చిరాగానే దివ్వెల మాధురి కళ్యాణ్‌తో గొడవ పెట్టుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆమె కన్నీరు పెట్టుకుని అందరికీ ట్విస్ట్ ఇచ్చింది. ఇక ఈ విషయంపై పికిల్స్ పాప , దివ్వెల మాధురి చర్చించుకున్నారు. ఈక్రమంలోనే రమ్య మోక్ష సంచలన వ్యాఖ్యలు చేసింది. సోమవారం జరిగిన ఎపిసోడ్‌లో భాగంగా..రమ్య మాట్లాడుతూ.. కళ్యాణ్ అమ్మాయిల పిచ్చోడు.. అతని ప్రవర్తన వేరేలా ఉంటుంది. తనూజ పై చేతులు వేసి తడుమతుంటే నాకే ఏదోలా ఉంది. అదే విధంగా నాతో ప్రవర్తిస్తే లాగిపెట్టి ఒక్కటి ఇచ్చేస్తా.. కిందేసి తొక్కేస్తా. ఈ విషయంలో తనూజ ఎందుకు ఊరుకుంటుందో తెలియడం లేదు. కళ్యాణ్‌ను కూడా ఆమె ఆపడం లేదు. రెండు చేతులూ కలిస్తేనే కదా చప్పట్లు.. వారిద్దరు కాంబినేషన్ ఏంటో అర్థం కాదు అనగా.. దానికి దివ్వెల మాధురి అవును కళ్యాణ్ తన ప్రొఫెషన్ ఏంటో కూడా మర్చిపోయి ఇలా అమ్మాయిలతో చేస్తున్న బిహేవియర్ బాగాలేదు అని అంటుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఇది తెలిసి రమ్యపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


## విడాకుల రూమర్స్.. జీవితం ఎన్నో పాఠాలు నేర్పింది: హన్సిక

హన్సిక మోత్వాని.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్న పేరు.. ఈ హీరోయిన్ భర్తతో విడాకులు తీసుకోబోతుంది అనే రూమర్స్ తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. అయితే అలాంటి హన్సిక తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో ఒక సంచలన పోస్ట్ పెట్టింది.అయితే విడాకుల వార్తలు వినిపిస్తున్న వేళ హన్సిక ఇలాంటి ఒక పోస్ట్ పెట్టడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మరి ఇంతకీ హన్సిక పెట్టిన ఆ పోస్ట్ లో ఏముంది అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

తాజాగా హన్సిక మోత్వాని బర్త్డే కావడంతో ఆమె తన అభిమానులు, సెలబ్రిటీలు, కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ వీళ్ళందరి నుండి వచ్చిన విషెష్ కి రిప్లై ఇస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. ఇక ఆ పోస్టులో ఏముందంటే.. “ఈ సంవత్సరం నా జీవితం నేను అడగకుండానే నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నాలో ఏదో తెలియని బలం ఉంది అనే విషయాన్ని కూడా బయట పెట్టింది. నా బర్త్ డే రోజున మీ అందరి శుభాకాంక్షలుతో నా హృదయం ఉప్పొంగిపోతోంది.. నా మనసు చాలా ప్రశాంతంగా ఉంది.

## రాత్రంతా డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను.. డ్యూడ్ సినిమాపై మమితా బైజు

కోలీవుడ్ యంగ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ నటిస్తోన్ చిత్రాల్లో ఒకటి డ్యూడ్. ఈ మూవీలో మమితాబైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అక్టోబర్ 17న విడుదల చేయనున్నారు. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఈ సందర్భంగా మమితాబైజు ఆసక్తికర కామెంట్స్ చేసింది. కథలో ఉన్న కొత్తదనం వల్ల ఈ సినిమాకు ఒకే చెప్పానంది మమితా బైజు. కీర్తిశ్వరన్ చెప్పిన కాన్సెప్ట్ చాలా ఎక్జయిటింగ్‌గా, కొత్తగా అనిపించింది. నా పాత్ర కునాల్ కథలో చాలా కీలకంగా ఉంటుంది. నేను ఇదివరకెన్నడూ చేయని విధంగా ఉంటుంది. నా పాత్ర చాలా చాలెంజింగ్‌గా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు భావోద్వేగపూరితంగా ఉంటాయి. ఆ సన్నివేశాల కోసం నేను రాత్రంతా డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను. కానీ సెట్‌లో మాత్రం పూర్తిగా పర్‌ఫార్మెన్స్ పైనే ఫోకస్ పెట్టా. నా మీద ఎలాంటి ఒత్తిడి పడలేదు. నేను ప్రతీ సారి పూర్తిగా ప్రిపేరై వెళ్లేది. ఇది నాకు చాలెంజింగ్‌గా, రివార్డులా అనిపించిందని చెప్పుకొచ్చింది. ఇక కోస్టార్ ప్రదీప్ రంగనాథన్ గురించి మాట్లాడుతూ.. సెట్‌లో ప్రదీప్‌తో ఉన్నపుడు ఫన్‌గా ఉండేది.. తేలికగా అనిపించేది.. చాలా సహజసిద్ధమైన ఎనర్జీతో ప్రతీ సీన్‌ను పండించేలా చేసేవాడు. ఒక అర్థవంతమైన కోర్ పాయింట్‌తోపాటు ఫన్‌గా సాగుతుంది. డ్యూడ్ సినిమా కథ అన్ని రకాల వయస్సుల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఉంటుందని చెప్పుకొచ్చింది.



Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215